మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | గురువారం | 09-10-2025 | సంపుటి : 14 | సంచిక :123 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Thursday | 09-10-2025 | Volume :14 | Issue:123 | Pages:8 | Cost : 3 |


**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## ఛలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పిలుపు..

## ఛార్జీలు తగ్గించాలని డిమాండ్




**హైదరాబాద్, అక్టోబర్ 08 (నమస్తే హైదరాబాద్)** ఛలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది. ఈ మేరకు రేపు(గురువారం) బస్ భవన్ దగ్గర బీఆర్ఎస్ నేతలు నిరసన చేపట్టనున్నారు. సిటీలో ఆర్టీసీ ఛార్జీల పెంపును ఖండిస్తూ.. బీఆర్ఎస్ ఆందోళనకు దిగనుంది. ఈ నేపథ్యంలో మెహిదీపట్నం నుంచి బస్ భవన్ వరకు ఆర్టీసీ బస్సులో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఇతర నేతలు ప్రయాణం చేయనున్నారు. బస్ భవన్‌కు చేరుకుని ఆర్టీసీ ఎండీకి ఛార్జీల పెంపుపై మెమోరాండం ఇవ్వనున్నారు. ఈ మేరకు బస్ భవన్ ముందు ధర్నా చేపట్టి సిటీ బస్సుల్లో పెంచిన ఛార్జీలు తగ్గించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేయనుంది.కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే అన్ని బస్సుల్లో ఛార్జీలు పెంచిన విషయం తెలిసిందే. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఈ–ఆర్డినరీ, ఈ–ఎక్స్‌ప్రెస్, మెట్రో డీలక్స్, ఈ–మెట్రో, ఏసీ సర్వీసుల్లో ఛార్జీలు పెంచింది. ఈ మేరకు మొదటి మూడు స్టేజిలకు రూ.5, 4వ స్టేజి నుంచి రూ.10 అదనపు ఛార్జీలు వసూలు చేస్తోంది. మెట్రో డీలక్స్, ఈ–మెట్రో ఏసీ సర్వీసుల్లో మొదటి స్టేజీకి రూ.5, రెండో స్టేజీ నుంచి రూ.10 అదనపు ఛార్జీలు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో పెంచిన బస్సు ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ.. బీఆర్ఎస్ పార్టీ ఛలో బస్ భవన్‌కు పిలుపునిచ్చింది.

# హైకోర్టులో బలమైన వాదనలు వినిపించాలి




- బీసీ రిజర్వేషన్లకు చేయాల్సిందంతా చేశాం
- జీవో 9 నిలబడుతుందనే నమ్మకముతున్నా
- ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ వాదిస్తారు
- విచారణను బీసీ మంత్రులు పర్యవేక్షించాలి
- ఇంప్లీడ్ అయినవారు అందుబాటులో ఉండాలి
- మంత్రులతో సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి
- హైకోర్టు తీర్పు తర్వాత మరోసారి భేటీకి నిర్ణయం
- ధాన్యం కొనుగోలుపై మంత్రులతో సీఎం చర్చ
- పొన్నం, అడ్లూరి వివాదంపై రేవంత్ ఆరా

**హైదరాబాద్, అక్టోబర్ 08 (నమస్తే హైదరాబాద్)** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంలో చట్టపరంగా చేయాల్సిందంతా పద్ధతి ప్రకారం చేశామని, దీనిపై హైకోర్టులో జరిగే విచారణలో బలమైన వాదనలు వినిపిద్దామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. న్యాయస్థానాల సూచనలకు అనుగుణంగా కులగణన సర్వే నిర్వహించి.. ఎంపిరికల్ డాటా ఆధారంగా బీసీలకు రిజర్వేషన్ కల్పించామన్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవో 9 న్యాయసమీక్షకు నిలుస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. హైకోర్టులో బుధవారం విచారణ జరుగుతున్న సందర్భంలో బీసీ మంత్రులంతా అక్కడే ఉండి పర్యవేక్షించాలని సూచించారు. జీవో 9ను కొట్టివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు బుధవారం విచారించనున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రిజర్వేషన్‌కు అనుకూలంగా అఫిడవిట్ ఇచ్చి.. కేసులో ఇంప్లీడ్ అయినవారు కూడా విచారణ సందర్భంగా అందుబాటులో ఉండాలన్నారు. సమావేశం నుంచే ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ సింఘ్వీకి ఫోన్ చేసి.. ప్రభుత్వం తరపున వాదనలు వినిపించాలని కోరారు. ఈ కేసుకు సంబంధించి పూర్వాపరాలు ఆయనకు వివరించారు. కాగా, సింఘ్వీ వర్చువల్‌గా వాదనలు వినిపించనున్నారు.

**అవసరమైతే సుప్రీంకోర్టుకు!**

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌పై హైకోర్టు సానుకూలంగా స్పందిస్తుందన్న నమ్మకాన్ని సమావేశంలో పాల్గొన్న నేతలు, మంత్రులు వ్యక్తం చేశారు. స్పందన సానుకూలంగా లేకపోతే ఏం చేయాలన్న చర్చ కూడా జరిగింది. పార్టీ పరంగా బీసీలకు రిజర్వేషన్ ప్రకటించి ముందుకెళ్లాలా? లేక న్యాయపోరాటం కొనసాగించాలా? అన్నదానిపై చర్చించారు. ఒకవేళ హైకోర్టు తీర్పు ప్రతికూలంగా వస్తే.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అలాంటి పరిస్థితి తలెత్తితే.. వెంటనే సమావేశమై నిర్ణయం తీసుకోవాలని తీర్మానించారు. దీంతోపాటు రాష్ట్రంలో ధాన్యం కొనుగోలుపై కూడా ఈ సందర్భంగా మంత్రులతో సీఎం చర్చించారు. రైతులు ఇబ్బంది పడకుండా ముందస్తుగానే చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. ఇక మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ల వివాదంపై ఈ సందర్భంగా సీఎం రేవంత్ ఆరా తీశారు. అయితే తాను చేసిన వ్యాఖ్యలు మంత్రి అడ్లూరిని ఉద్దేశించినవి కావని పొన్నం వివరణ ఇచ్చినట్లు తెలిసింది.

**నేడు హైకోర్టు వద్ద బీసీ నేతల మోహరింపు..**

బీసీ రిజర్వేషన్లపై బుధవారం హైకోర్టులో విచారణ జరగనున్న సమయంలో బీసీ నాయకులు, సంఘాల నేతలు, న్యాయవాదులు పెద్ద ఎత్తున కోర్టుకు అందుబాటులో ఉండాలని కాంగ్రెస్ పార్టీ బీసీ నేతల సమావేశంలో నిర్ణయించారు. మంత్రి వాకిటి శ్రీహరి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పార్టీ బీసీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోర్టులో తీర్పు అనుకూలంగా వస్తుందన్న విశ్వాసాన్ని నేతలు వ్యక్తం చేశారు. అయితే పిటిషన్‌ను కొట్టివేయకుండా రాజ్యాంగ ధర్మాసనానికి ఇచ్చే అవకాశమూ ఉందన్న అభిప్రాయాన్ని కొందరు నేతలు వ్యక్తం చేశారు. కాగా, బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా కేసులో ఇంప్లీడ్ అయిన వారి వివరాలు ఇవ్వాల్సిందిగా పార్టీ నేతలకు మీనాక్షీ నటరాజన్ సూచించారు. వాదనలు జరిగే సమయంలో వారంతా అందుబాటులో ఉండాలన్నారు. ఈ సందర్భంగా.. బీఆర్ఎస్ నుంచి ఒక్క నేత కూడా కేసులో ఇంప్లీడ్ కాలేదని, బీజేపీ నుంచి ఆ పార్టీ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాత్రమే ఇంప్లీడ్ అయ్యారనే అంశం ప్రస్తావనకు వచ్చింది. దీంతో బీసీల పట్ల బీజేపీ, బీఆర్ఎసలకు ఉన్న చిత్తశుద్ధి ఇదీ అని మహేశ్‌గౌడ్ వ్యాఖ్యానించారు.

## విద్యార్థుల గోస పట్టడం లేదు..

# సర్కార్‌పై కవిత ఫైర్



**హైదరాబాద్, అక్టోబర్ 08 (నమస్తే హైదరాబాద్)** గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఈరోజు (బుధవారం) నిరసనకు దిగారు. నిరుద్యోగులకు మద్దతుగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. విద్యార్థుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో కొంత మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి గ్రూప్ 1 పెట్టారా అని ప్రశ్నించారు. తెలిసో తెలియకనో గత పదేళ్లలో గ్రూప్ 1 పెట్టలేదన్నారు. నిరుద్యోగులతో అధికారంలోకి వచ్చి వాళ్ళనే రేవంత్ రెడ్డి మోసం

2లో

## అడ్లూరి నాకు సోదరుడు..

**హైదరాబాద్, అక్టోబర్ 08 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ కాంగ్రెస్‌లో తీవ్ర దుమారం రేపుతోన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ఎపిసోడ్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ తాజాగా ప్రకటనను విడుదల చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తనకు సోదరులవంటివారన్నారు. కాంగ్రెస్ పార్టీలో తమకు 30 సంవత్సరాలుగా ఉన్న స్నేహబంధం రాజకీయాలకు మించినదే అని చెప్పుకొచ్చారు. 'మా ఇద్దరి మధ్య ఉన్న అనుబంధం, పరస్పర గౌరవం ఎప్పుడూ అలాగే కొనసాగింది. మా బంధం ఎవరు విడదీయరానిది. నేను ఆయనపై ఎటువంటి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయ లేదు' అని తేల్చి చెప్పారు. అట్టడుగు

2లో



## పాక్‌పై ఎందుకు దాడి చేయలేదో

# కాంగ్రెస్ చెప్పాలి: మోదీ



**నవీ ముంబై: అక్టోబర్ 08 (నమస్తే హైదరాబాద్)** దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 2008లో జరిగిన ఉగ్రదాడులకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దీటుగా స్పందించలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. విదేశీ ఒత్తిడులకు తలొగ్గిందని విమర్శించారు. ఉగ్రదాడి అనంతరం సైనిక చర్యను అడ్డుకుంటూ ఆనాడు నిర్ణయం తీసుకున్నదెవరో చెప్పాలని కాంగ్రెస్‌ను నిలదీశారు మోదీ. నవీ ముంబై అంతర్జాతీయ విమాశ్రయం ఫేజ్-1ను మోదీ బుధవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ, దేశంలో అత్యంత శక్తివంతమైన నగరాల్లో ముంబై ఒకటి కావడంతోనే ఉగ్రవాదులు దానిపై దాడి చేశారన్నారు.ఉగ్రదాడికి దీటుగా సైనిక చర్య తీసుకోకుండా ఇండియాపై ఒక దేశం ఒత్తిడి తెచ్చిందని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ హోంమంత్రి చిదంబరం ఇటీవల చేసిన వ్యాఖ్యలను ప్రధాని ప్రస్తావించారు. నాటి నిర్ణయం ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని, దేశ ప్రజలకు ఈ విషయం తెలియాలని అన్నారు. కాంగ్రెస్ చూపించిన బలహీనతే ఉగ్రవాదులకు బలంగా మారిందన్నారు. జాతీయ భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడిందని ఆక్షేపించారు. తమ ప్రభుత్వానికి దేశం, దేశ పౌరుల భద్రతే అత్యంత ముఖ్యమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టామని గుర్తు చేశారు. ఉగ్రవాదంపై తమ ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటు ందనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు.

## బీసీ సంక్షేమంపై కాంగ్రెస్ నిర్లక్ష్యం

### వసతి గృహాల్లో కనీస వసతులు లేవు

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు



**హైదరాబాద్, అక్టోబర్ 08 (నమస్తే హైదరాబాద్)** బీసీల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు మండిపడ్డారు. బీసీలకు న్యాయం చేస్తున్నామంటూ ప్రభుత్వం పదే పదే గొప్పలు చెప్పుకుంటున్నా.. వాస్తవ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని అన్నారు. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాంచందర్ రావు, పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడారు. మహర్షి వాల్మీకి వారసత్వానికి సంబంధించిన వర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. గద్వాల ప్రాంతంలో బోయ వాల్మీకులకు కనీసం కుల ధ్రువపత్రాలు కూడా ఇవ్వడంలేదని పేర్కొన్నారు. 'సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాసంస్థలు అస్తవ్యస్తంగా మారాయి. దాదాపు 6 లక్షల మంది విద్యార్థులు గురుకులాల విద్యాలయాల్లో చదువుతున్నారు. కానీ వారికి తినడానికి సరైన భోజనం లేదు. సురక్షితమైన

2లో

# బీసీ సంక్షేమంపై కాంగ్రెస్ నిర్లక్ష్యం

భవనాలు లేవు. ఎక్కువ శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు, గురుకులాలు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అద్దె బకాయిలు చెల్లించకపోవడంతో యజమానులు భవనాలకు తాళాలు వేస్తున్నారు' అని రాంచందర్‌రావు అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సామాజిక వర్గాల విద్యార్థుల కోసం గురుకులాల్లో అన్ని వసతులు కల్పించేందుకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థుల గోస పట్టడం లేదు..


# సర్కార్‌పై కవిత ఫైర్

చేస్తున్నారని మండిపడ్డారు. పరీక్ష రాసిన విద్యార్థులు.. ఉద్యోగాలు వచ్చిన విద్యార్థులు రాసిన పేపర్లు బయట పెట్టమని అడుగుతున్నారన్నారు. 50 వేల పాత ఉద్యోగాలు ఇచ్చి తాము ఇచ్చినం అని అంటున్నారని విమర్శించారు. ప్రొఫెసర్ హరగోపాల్‌ను స్వయంగా కలుస్తామని.... వ్యవస్థ ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులలో నిరుద్యోగులను మోసం చేస్తే కుర్చీలో నుంచి తీసి బయట పడేస్తారని హెచ్చరించారు. రేపు ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ మీటింగ్ ఉందన్నారు. ప్రజా ఆగ్రహానికి గురికావొద్దని ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగాలు వచ్చిన వారిపై తమకు కోపం లేదని.. అక్రమంగా తెచ్చుకున్న వారిపైనే కోపమని కవిత స్పష్టం చేశారు.

# అడ్లూరి నాకు సోదరుడు..

స్థాయి నుంచి వచ్చిన వ్యక్తిగా, బీసీ వర్గానికి చెందిన నాయకుడిగా, తనకు ఎవరిపైనా అలాంటి అభిప్రాయం ఉండదన్నారు. రాజకీయ దురుద్దేశంతో కొంతమంది తన వ్యాఖ్యలను వక్రీకరించి, వాస్తవానికి భిన్నంగా ప్రచారం చేశారని మండిపడ్డారు. అపార్థాల వల్ల అన్నలాంటి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మనసు నొచ్చుకుందని తెలిసి తీవ్రంగా విచారిస్తున్నట్లు తెలిపారు. అడ్లూరి లక్ష్మణ్ మనసు నొచ్చుకొని ఉంటే చింతిస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేయడంలో, రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం సాధనలో, ప్రజల అభ్యున్నతికై తాము ఇద్దరం కలిసికట్టుగా కృషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి)** :ఆల్విన్ కాలనీ124 డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో పంతొమ్మిది లక్షల ఏనభై వేల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జి. రవి, గోపి, ఆంజనేయులు, నారాయణ, చిన్న కన్న, ప్రవీణ్, రవీందర్ రెడ్డి, రాజు కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



# కారు ఢీకొనీ వ్యక్తి మృతి



**ఘట్కేసర్, అక్టోబర్ 8 (నమస్తే హైదరాబాద్) :** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఔషపూర్ లోని హెచ్పిసిఎల్ లో డ్రైవర్ గా పనిచేస్తున్న చంద్రకంటి శంకర్ బుధవారం మధ్యాహ్నం కంపెనీ నుండి బొక్కనుగుడా వరకు తన టు వీలర్ లో వస్తుండగా హెచ్పీసీఎల్ గేటు ముందుకు రాగానే వాహనం ఢీ కట్టడంతో శంకర్ కిందపడి తలకి మరియు కాళ్లకు గాయాలయ్యాయని చుట్టుపక్కల వారు పరీక్షించి గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ డ్యూటీ డాక్టర్ పరిశీలించి వచ్చే దారిలోనే చనిపోయాడని తెలిపారు.శంకర్ భార్య అయిన అనుష ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు.

# ఆర్టీసీ టికెట్ ధరల పెంపుకు వ్యతిరేకంగా నేడు ఆర్టీసీ బస్సు లో ప్రయాణించనున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, అక్టోబర్ 8 ( నమస్తే హైదరాబాద్):** ఇటీవల ఆర్టీసీ బస్సు చార్జీలను పెంచిన నేపథ్యంలో దానికి వ్యతిరేకంగా ప్రతీకాత్మక నిరసనగా, భారత రాష్ట్రీయ సమితి (బీఆర్ఎస్) పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు నగర బస్సుల్లో ప్రయాణించి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ప్రధాన కార్యాలయం, బస్ భవన్‌కు చేరుకొని టికెట్ ధరలను తగ్గించాలన్న డిమాండ్‌తో ఎండీకి వినతి పత్రం సమర్పించనున్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే గురువారం ఉదయం 9 గంటలకు ఉప్పల్ బస్ స్టాప్ నుంచి బస్సులు బయలుదేరనున్నారు.

ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ, "ఈ ధరల పెంపుతో రోజూ బస్సుల్లో ప్రయాణించే సామాన్య ప్రజలకు భారమైంది. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయడానికే మేము ఇలా నిరసన చేపడుతున్నామని వెల్లడించారు.

ఉప్పల్ నుంచి పెద్ద సంఖ్యలో బస్సుల్లో ప్రయాణించి బస్ భవన్ వద్ద కలుసుకుంటారు. అక్కడ టీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. పెంచిన ఆర్టీసీ ధరలను వెనక్కి తీసుకోవాలని, మధ్య తరగతి ప్రజలకూ, రోజువారీ కూలీలకూ నష్టమైనట్లు వారు వెల్లడించారువెల్లడించారు.బస్సుల్లో ప్రయాణించడం ద్వారా ప్రజలతో ఐక్యతను చాటాలని, అందరికీ అందుబాటులో ఉండే ప్రజాపోషిత రవాణా సౌకర్యాల అవసరాన్ని ప్రభుత్వం దృష్టికి తేయాలని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

# మోర్చాల అధ్యక్షులను అభినందించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి)** :శేర్లింగంపల్లి నియోజకవర్గంలోనీ వివేకానంద నగర్ డివిజన్ మరియు కూకట్ పల్లి మరియు పాపిరెడ్డి నగర్ డివిజన్ లలో డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి మరియు బాలు యాదవుల అధ్యక్షతన డివిజన్ లోని మోర్చాల అధ్యక్షులను నియమించిన సందర్భంగా బుధవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి కార్యాలయంలో మోర్చాల యొక్క నూతన అధ్యక్షులతో వచ్చి మర్యాదపూర్వకం గా కలిశారు, అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు నూతనంగా బాధ్యతలు స్వీకరించినటువంటి మోర్చాల అధ్యక్షులను మరియు కమిటీ సభ్యులను అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ విస్తరణలో మోర్చాల పాత్ర అత్యంత కీలకమని,ప్రతి డివిజన్ స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలి. బిజెపి సిద్ధాంతాలను ప్రజలకు చేరవేసే బాధ్యత మనందరిదనీ, ప్రతి మోర్చా సభ్యుడు సమాజ సేవను ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తే తప్పక పార్టీ మరింత బలపడుతుంది అని అన్నారు. అలాగే పార్టీకి శక్తినిచ్చే యువత, మహిళలు, బూత్ స్థాయి కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజల మధ్య బిజెపి ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి, బాలు యాదవ్,బిజెపి సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, రాజిరెడ్డి,అక్కినపల్లి సాయి , నర్సింగ్, గోపాల్ రావు,మోర్చాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, కార్యకర్తలు మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్ ,అక్టోబర్ 8 (నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ వి ఎన్ ఆర్ గార్డెన్ లోఉప్పల్ మండలానికి చెందిన 224 కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పంపిణీ చేయడం జరిగింది.చిల్కానగర్ డివిజన్ కి సంబంధించిన 34 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ ద్వారా పేదింటి వారికి ఆర్థిక సహాయంగా దోహదపడుతుంది, ప్రతి ఒక్క లబ్ధిదారులు తీసుకున్న చెక్కులను వెంటనే అకౌంట్లో డిపాజిట్ చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ వాణి రెడ్డి కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ , శాంతి సాయి జన శేఖర్ , ప్రభుదాస్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# యువకుడు అదృశ్యం



**ఘట్కేసర్ అక్టోబర్ 8 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఔషపూర్ ఇంజనీరింగ్ కాలేజీలో బిటెక్ మూడో సంవత్సరం చదువుతున్న సాత్విక్ రెడ్డి (21), హయత్ నగర్ నివాసి మిస్సింగ్ కంప్లైంట్ నమోదు చేయబడింది, సాత్విక్ రెడ్డి తండ్రి అయిన గట్టు మల్ల రెడ్డి చెప్పిన ప్రకారం 4 అక్టోబర్ 2025 రోజు అంశాపూర్ లోని హాస్టల్ కు వచ్చి 6 అక్టోబర్ 2025 నాడు హాస్టల్ నుంచి కాలేజీ వెళు ్తన్నట్టుగా చెప్పి, ఆ తర్వాత ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నాడు, హాస్టల్ కి కానీ ఇంటికి గాని తిరిగి రాకపోవడంతో, చుట్టుపక్కల వెతికిన ఎలాంటి సమాచారం రాసుకోవడంతో ఘట్కేసర్ పోలీస్ స్టేషన్కు వచ్చి మిస్సింగ్ కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.

పోలీసులు ఈ మిస్సింగ్ కంప్లీట్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# తిరుమలలో అదే రద్దీ...



**నమస్తే హైదరాబాద్)::** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతూనే ఉంది. తమిళులు అత్యంత పెరటాశి మాసాన్ని అత్యంత పవిత్రంగా భావిస్తారు. తమ స్వగ్రామాల నుంచే తిరుమలకు కాలినడకన చేరుకుని స్వామిని దర్శించుకునే సంప్రదాయం ఉంది. సెప్టెంబరు 17వ తేదీన పెరటాశి మాసం ప్రారంభమైనప్పటికీ 25వ తేదీ వరకు భక్తుల రద్దీ మోస్తరుగానే కనిపించింది. బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన 24వ తేదీతో పాటు 25 తేదీలు వీఐపీల హడావుడితో కనిపించిన క్షేత్రం.. 26 నుంచి మాత్రం భక్తులతో రద్దీగా మారిపోయింది. 27 పెరటాశి రెండో శనివారంతో పాటు మరుసటి రోజు 28న గరుడవాహనం కావడంతో ఆ మూడురోజులు తిరుమల కిటకిటాలడింది. ఆ రద్దీ ఇప్పటికీ కొనసాగుతోంది. సర్వదర్శన క్యూలైను ఆక్టోపస్ భవనం వరకు దాదాపు మూడు కిలోమీటర్ల మేరకు వ్యాపిస్తోంది. అర్ధరాత్రి దాటాక కూడా భక్తులు క్యూలైన్‌లోకి చేరి ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో మధ్యాహ్నం 3 గంటల తర్వాత బాటగంగమ్మ ఆలయ సర్కిల్ సమీపంలోని క్యూలైన్‌కు తాళం వేయాల్సి వస్తోంది.

# ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మను దర్శించుకున్న రవీందర్ యాదవ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** విజయవాడ ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ అమ్మవారిని భారాస రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ కు అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. రానున్న అన్ని ఎన్నికల్లో భారాస ఘన విజయం సాధించాలని బెజవాడ కనుక దుర్గమ్మను మొక్కుకున్నట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడించారు. స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకుంటాము అని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే మరో ఉద్యమం



**పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి**

**12వ పీఆర్సీ, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి**

**ఈనెల 10 నుంచి బోధనేతర విధుల బహిష్కరణ**

**'పోరుబాట' కార్యక్రమంలో ఫ్యాప్టో నేతల ప్రకటన**

**నమస్తే హైదరాబాద్ :** అక్టోబరు 8 ఈ నెల 10 నుంచి బోధనేతర విధులు, విద్యాశక్తి కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుంటే మరో బీఆర్టీఎస్ రోడ్డు తరహా ఉద్యమాన్ని చేపడతామని ఫ్యాప్టో నేతలు హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 16 నెలలు గడుస్తున్నా.. నేటికీ టీచర్ల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. నేటికీ 70 రకాల యాప్‌లలో సమాచారాన్ని అప్‌లోడ్ చేయాల్సి వస్తుందని వాపోయారు. ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలోని ధర్నాచౌక్‌లో చేపట్టిన 'పోరుబాట' కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో చైర్మన్ ఎల్.సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యారంగంలో విపరీతంగా పెరిగిపోయిన యాప్‌లతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. పెండింగ్ బకాయిలు చెల్లించాలని, 12వ పీఆర్సీ ప్రకటించాలని, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేసేందుకు కార్యాచరణ ప్రకటించాలన్నారు. కారుణ్య నియామకాలు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సానుకూలంగా ఉన్నప్పటికీ.. అధికారులు అలసత్వంగా ఉన్నారని ఆరోపించారు. సీపీఎస్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. టీచర్లను విద్య బోధించేందుకు మాత్రమే వినియోగించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వమిచ్చిన మెమో 57ను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎందుకు అమలు చేయలేదో సమాధానం చెప్పాలని ఫ్యాప్టో చైర్మన్ డిమాండ్ చేశారు. ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ చిరంజీవి మాట్లాడుతూ గిన్నిస్‌బుక్ రికార్డులు, యోగాంధ్ర కార్యక్రమాల కోసం ఉపాధ్యాయులను ఇబ్బందిపెట్టడం సరికాదన్నారు. ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.విద్యాసాగర్, డి.వి.రమణ, ఎమ్మెల్సీ బి.గోపి మూర్తి, మాజీ ఎమ్మెల్సీలు కేఎస్.లక్ష్మణరావు, కత్తి నరసింహారావు 'పోరుబాట' కార్యక్రమంలో పాల్గొన్నారు.




**నమస్తే హైదరాబాద్ :** ఈరోజు నెల్లూరు జిల్లా మెప్మ ప్రాజెక్టు డైరెక్టర్ బి. లీలారాణి ని కలిసి నెల్లూరు జిల్లాలో దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి వారికి రుణాలు ఇవ్వాలని జిల్లాలోని అన్ని మెప్మా కార్యాలయాలకు ఆదేశాలు ఇవ్వాలని కోరడం జరిగింది దివ్యాంగులు ఉన్నత చదువులు చదివి ఉపాధి అవకాశాలు లేక ఉద్యోగాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మెప్మా ద్వారా గ్రూపులు ఏర్పాటు చేసి వారికి రుణాలు ఇప్పించి ఉపాధి కల్పించాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బాలాజీ ఉమామహేశ్వర లాల్, మహమ్మద్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి.






**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్ ):** బుధవారం సాయంత్రం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తో కలిసి ఎర్రగడ్డ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రహదారులు, నీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి అన్ని మౌలిక సదుపాయాలకు మరియు అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసిందని, కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా ముందుకు పడలేదని అలాగే కాంగ్రెస్ ఇచ్చిన 6 హామీల్లో ఒక్కటినీ నెరవేర్చలేదు అని అన్నారు. మరియు వికలాంగులకు నెలకు ?2000 పెంచుతామని చెప్పి 22 నెలల్లో ?44,000 బకాయిలు చేశారు అని ఎద్దేవా చేశారు. 100 రోజుల్లో ఇస్తాం అన్న గ్యారంటీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు.

జూబ్లీహిల్స్‌లో ఎక్కడ చూసినా మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి కనిపిస్తుంది అని ఈ ఉపఎన్నికలో మాగంటి సునీత గోపీనాథ్ ని ఘన విజయం సాధింపజేయాలి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షులు సంజయ్, జనరల్ సెక్రటరీ షరీఫ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ చోర్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించాలి -పిలుపునిచ్చిన బండి రమేష్







**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** ఓటు చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని టిపిసి ఉపాధ్యక్షుడు%ు% జహీరాబాద్ పార్లమెంటు ఇంచార్జ్ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. ఏ ఐ సి సి అగ్రనాయకత్వం ఇచ్చిన ఓట్ చోర్ కార్యక్రమం పై తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో బుధవారం మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జిలతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు బ్లాక్ అధ్యక్షులు ,డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ బాగుంటేనే ప్రభుత్వం బాగుంటుందని తద్వారా సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతాయి అన్నారు.పార్టీ పెద్ద ఎత్తున తీసుకున్న ఓటు చోర్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి నియోజకవర్గం నుంచి లక్ష మందితో సంతకాల సేకరణ చేయాలని నిర్ణయించినట్టు పేర్కొన్నారు.ఇందుకు నాయకులు కార్యకర్తలు గట్టిగా కృషి చేసి మన మీద అధిష్టానం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు.

# కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ ఇండస్ట్రీ ఏరియాలో నాసెన్స్ ల్యాబ్ కంపెనీ లో మీనాక్షి కాంట్రాక్టర్ సర్వీస్ కాంట్రాక్ట్ లో రాజ్ కుమార్, నవీన్, అనే కార్మికులు గత కొన్ని సంవత్సరాల నుంచి నాసెన్స్ ల్యాబ్ కంపెనీ లో పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల పనిచేస్తున్న రాజ్ కుమార్, నవీన్, కంపెనీ ల్యాబ్ నుంచి మానేయడం జరిగింది. ఇద్దరు కార్మికులకి, ఒకనెల వేతనం, మొత్తం 18000/-వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు మీనాక్షి సర్వీస్ కాంట్రాక్టర్ ఎన్నిసార్లు అడిగినా ఈ కార్మికుల పట్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని, అడిగి అడిగి విసుగు చెందిన కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన నాసెన్స్ ల్యాబ్ కంపెనీ కాంట్రాక్టర్ వద్దకు బయలుదేరి పలుమార్లు చర్చించి కార్మికులు, రాజ్ కుమార్, నవీన్, కి రావలసిన ఒక నెల వేతనం 18000/- రూపాయలు ఇప్పించడం జరిగింది.కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.







**నమస్తే హైదరాబాద్ :.** గ్రామస్థాయి నుండే హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన కొరకు నియంత్రణ మరియు మాదకద్రవ్యాల వినియోగం నిర్మూలనా కొరకు వీఆర్ఏలు వీఆర్వోలు కీలక పాత్ర వహించాలని హెచ్ఐవిఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు లేని గ్రామాలుగా రూపుదిద్దాలనే దృడత సంకల్పంతో ఉదృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని నాగులుప్పలపాడు మండల తాసిల్దార్ కే ప్రవీణ్ పేర్కొన్నారు బుధవారం ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, హెల్ప్ టి. ఐ సంస్థ టిఐ ఆధ్వర్యంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టీఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ అధ్యక్షతన నాగులప్పలపాడు మండలంలోని వీఆర్ఏ వీఆర్వోలకు హెచ్ఎవ్ ఇయర్స్ వ్యాధి నిర్మూలన నియంత్రణ మాదకద్రవ్యాలను నియంత్రణ పై ఇంటెన్స్ ఫైడ్ ఐఇసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది తాసిల్దార్ కే ప్రవీణ్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తు పట్ల వివక్షత చూపించకూడదని హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు వ్యాధి ప్రభావం కంటే సమాజంలో వారి పట్ల మనం చూపించితే వివక్షత వల్లే వారు మనోవేదనకు గురై మరణించే స్థాయికి వెళుతున్నారని వారి పట్ల ఎవరూ కూడా వివక్షత చూపించకుండా ప్రజలను అవగాహన పరచాలని ప్రతి గ్రామపంచాయతీ స్థాయిలో గ్రామపంచాయతీ కార్యాలయంలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ కొరకు తగు సూచన కొరకు జాతీయ టోల్ ఫ్రీ 1097 టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంచాలని,ప్రతివారం గ్రామస్థాయిలో ఈ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి ఏ విధంగా సోకుతుంది అది సోకకుండా ఉండాలంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి,మాదకద్రవ్యాల వల్ల కలుగు నష్టాలపై గ్రామసభలు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని,రాబోయే రోజులు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి లేని గ్రామాలుగా రూపొందాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టీ. ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలైన ఐ సి టి సి సెంటర్స్, ఏ.ఆర్.టి లో అందె వైద్య సేవలు గురించి అవగాహన కలిగించాలని హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు ఉన్న 2017 చట్టం పై అవగాహన కలిగించాలని హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడుకునే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలపై ఉందని హెచ్ సి వెడ్స్ వ్యాధిగ్రస్తులని జిల్లాగా రూపొందించుటకు మనందరం సమిష్టిగా పనిచేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో నాగులుకులపాడు మండల డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసరావు,మండల వీఆర్ఏ వీఆర్వోల అసోసియేషన్ అధ్యక్షులు సుబ్బరామయ్య,, కె ఎఫ్ ఎఫ్ రా, హెల్ప్ టి ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ నాగులప్పలపాడు మండల హెల్ప్ టి ఐ ఔట్రిచ్ వర్కర్ ఎం మల్లేశ్వరి పాల్గొన్నారు,.....

# జిల్లా ఎన్జీవో అధ్యక్షునిగా ముచ్చటగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన.. బావండ్ల వెంకటేష్...

**నమస్తే హైదరాబాద్ :** బుధవారం 07.10.2025 రోజున హైదరాబాద్ టీఎన్జీవో కేంద్ర కార్యాలయం, హైద్రాబాద్ లో నాగర్ కర్నూల్ జిల్లా నూతన నాగర్ కర్నూల్ జిల్లా టీఎన్జీవో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడిగా వరుసగా మూడోసారి లయన్ బావండ్ల వెంకటేష్ ప్రధాన కార్యదర్శిగా ఎండి షర్ఫుద్దీన్ , వై.బాలరాజు. కోశాధికారి గా ని ఎన్నుకోవడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ గారు, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలపడం జరిగినది.జిల్లా కార్యవర్గాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాథమిక సభ్యుని యొక్క సమస్యలు తీర్చినప్పుడే సంఘం బలంగా ఉంటుందని దిశా నిర్దేశం చేయడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర సంఘ బాధ్యులు ఎన్నికల అధికారులు గోవర్ధన్ రెడ్డి పర్వతాలు,వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు ,కేంద్ర సంఘ నాయకులు, ఫోరాల అధ్యక్ష కార్యదర్శులు, నాగర్ కర్నూల్ జిల్లా యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని నూతనంగా ఎన్నికైన నాగర్ కర్నూల్ జిల్లా టీఎన్జీవో కమిటీని అభినందించడం జరిగినది. జిల్లా అధ్యక్షులు బావండ్ల వెంకటేష్ మాట్లాడుతూ ఉద్యోగులంతా ఐక్యంగా ఉండి సమస్యల సాధన గురించి కేంద్ర సంఘం ఆదేశాలను పాటిస్తూ ముందుకు పోవాలని, నేను, కార్యవర్గమంతా సమస్యల సాధనకు కృషి చేస్తామని, ఏకగ్రీవంగా ఎన్నుకున్న టీఎన్జీవో నాగర్ కర్నూల్ జిల్లా సభ్యులకు రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి లకు ,సంఘ సభ్యులకు, ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన అందరికి కృతజ్ఞతలు ఈ సందర్భంగా తెలిపారు.



# మూడు నెలలుగా జీతాల కోసం ఎదురుచూపు...

## ఎమ్మెల్యే కార్యాలయంలో వినతిపత్రం అందించిన పార్ట్ టైం ఉపాధ్యాయులు

**నమస్తే హైదరాబాద్ :** బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పార్ట్ టైం ఉపాధ్యాయులు వినతి పత్రం ఇవ్వడానికి వచ్చారు ఎమ్మెల్యే అందుబాటులో లేనందున. అక్కడ ఉన్న ఓ కాంగ్రెస్ పార్టీ నాయకునికి వినతిపత్రం అందించారు. కల్వకుర్తి పట్టణంలోనే టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ బాయ్స్ జెపి నగర్ లో పార్ట్ టైం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు జులై ఆగస్టు సెప్టెంబర్ నుండి జీతాలు రాక ఈ విషయం ప్రభుత్వం దృష్టికి స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే దృష్టికి జీతాల కోసం ఒక వినతి పత్రం అందించి తమ వంతు నిరసన వ్యక్తం చేయడానికి వచ్చారు మూడు నెలల నుంచి జీతాలు రావడం లేదని కుటుంబ పోషణ భారంగా ఉందని పార్ట్ టైం ఉపాధ్యాయులు ఈ సందర్భంగా వినతిపత్రంలో పేర్కొన్నారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి మాకు జీతాలు వచ్చే విధంగా పై అధికారులతో మాట్లాడి ఈ సమస్య నుండి పరిష్కారం కల్పిస్తానని ఆశిస్తున్నామని ఉపాధ్యాయులు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో. పార్ట్ టైం ఉపాధ్యాయులు. శివ .నాగేందర్ గౌడ్. ఆలీ .రాజు .పాండు. తిరుపతయ్య .గోపాల్. యాదగిరి .రమేష్ .చంద్రయ్య. యుగేందర్ .శ్రీశైలం గౌడ్. మధుసూదన్ రెడ్డి .రాఘవేంద్ర ఆచారి .శ్రీనివాసులు. తదితరులు పాల్గొన్నారు.



# ధర్మాచరణతోనే ఇహపర శ్రేయస్సు

## ఆధ్యాత్మికవేత్త ఎం వి ఎస్ శాస్త్రి

**నమస్తే హైదరాబాద్ :** ,ధర్మాచరణతోనే మానవుడు భగవంతుని అనుగ్రహానికి పాత్రుడై ఇహపర శ్రేయస్సును పొందగలుగుతాడని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు ఎం వి ఎస్ శాస్త్రి పేర్కొన్నారు, ఒంగోలు దక్షిణం బజారులోని శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయంలో ఏర్పాటైన కార్యక్రమంలో ఎం వి ఎస్ శాస్త్రి పాల్గొని ప్రసంగించారు.




భారత భాగవత రామాయణాలు పరమ పఠనీయ పూజనీయ గ్రంథాలని వాటిలో చెప్పబడిన మంచి విషయాలను పాటించిన పక్షంలో మానవులు సకల శుభాలను శ్రేయస్సును పొందగలుగుతారని వివరించారు. తన భక్తులకు ఎవరి వలనైనా హాని జరిగితే భగవంతుడు పూనుకొని దుష్ట శిక్షణ చేసి తన భక్తులను కాపాడుతాడని వివరించారు,

భగవంతునిలోని పరోపకార దృష్టిని మానవులు కూడా ఆదర్శంగా స్వీకరించి భగవంతుని స్ఫూర్తితో ప్రతి ఒక్కరికీ మేలు జరిగేలా చూడాలని కోరారు. భగవంతుని అనుగ్రహానికి పాత్రులైన భక్తుల గాథలను శాస్త్రి సరళ సుందరంగా తెలియజేశారు. కావ్యాలలోని నీతి ప్రబోధకమైన విషయాలను కేవలం చదివి వదిలేస్తే చాలదని ఆచరణలో వాటిని పాటించినప్పుడే జన్మ ధన్యమ వుతుందని మానవ జన్మ సార్ధకమవుతుందని తెలిపారు,

రామాయణం మహాభారతం మహాభాగవతం వంటి పలు కావ్యాలలోని పాత్రల తీరుతెన్నులను శాస్త్రి భక్తుల మనసులకు హత్తుకునేట్లుగా వివరించి భక్తుల ప్రశంసకు పాత్రులయ్యారు,

శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం అర్చకులు శ్రీనివాసాచార్యులు, లలిత కళా అకాడమీ అధ్యక్షులు డాక్టర్ సంతవేలూరి కోటేశ్వరరావు, ఆలయ నిర్వాహకులు మాజేటి వెంకటసుబ్బయ్య శాస్త్రిని ఘనంగా సత్కరించారు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు, ఆలయ నిర్వాహకులు భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# డీజే సౌండ్ బాక్సులు వాడరాదు::...

## ఎర్రగొండపాలెం. ఎస్సై, పీ. చౌడయ్య



**నమస్తే హైదరాబాద్ :** ఎర్రగొండపాలెం పట్టణ, మరియు మండలాల పరిధిలో ఫంక్షన్లకు తిరునాళ్లకు ఏదైనా ఇతర కార్యక్రమాలకు ఎవరైనా మైకు సిస్టం వాడే సమయంలో డీజే లకు అనుమతి లేదని ఎర్రగొండపాలెం ఎస్సై. పి. చౌడయ్య తెలియజేశారు.. డీజే లను అధిక సంఖ్యలో వాడటం వల్ల ఆ శబ్దాలకు ఈ మధ్యకాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు, గుండె జబ్బు సమస్యలు ఉన్నవారికి అనేక సమస్యలు వస్తున్నాయన్నారు.. కావున ఎవరైనా ఎలాంటి ఫంక్షన్లు, ఉత్సవాలు తిరునాళ్లు అలాగే మీటింగులు జరుపుకోవాలని ఉంటారో వారు ఖచ్చితంగా స్థానిక ఎస్సై ద్వారా సబ్ డివిజనల్ పోలీస్ అధికారికి పర్మిషన్ అప్లై చేసుకోవాలన్నారు.. పర్మిషన్ పొందిన వారు మైకు లేదా ఏదైనా సౌండ్ బాక్స్ లు పరిమిత సంఖ్యలో మాత్రమే వాడుతూ, సౌండ్ మించకుండా ఉండేలి అన్నారు.. అలాకాకుండా ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించిన ట్లయితే అటువంటి వారిపైన చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై. పీ. చౌడయ్య హెచ్చరించారు..

# మంత్రి గొట్టిపాటి రవి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు, యస్ ఇ కట్టా వెంకటేశ్వర్లుకు గ్రామ ప్రజలు అభినందనలు

**నమస్తే హైదరాబాద్ :**33/11 కె.వి చిన్న లాటరీపి సబ్ స్టేషన్ కు సంబంధించిన చిన్నలాటరపు పెదలాటరపు జానకంపేట కృష్ణాపురం నరసాపురం గ్రామాలకు విద్యుత్తు ఇంతకుముందు32 కేవీ ట్రాన్సకో కావలి నుంచి 33 కెవి లైన్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యేది.ప్రస్తుతము 33 కెవి సప్లై లింగ సముద్రం నుంచి వస్తూ ఉంది .

ఏదైనా వర్షాభావన కారణంగా గాని ఆకస్మాత్తుగా విద్యుత్తు లైన్ లో ఏదైనా అంతరాయం ఏర్పడినప్పుడు అది రెక్టిఫై చేసినంత వరకు ఆ గ్రామాలన్నీ అంధకారములో ఉండేవి. చాలా కాలం నుండి అనేక ఇబ్బందులుకు ఆ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్నారు వాటిని దృష్టిలో పెట్టుకొని ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏం. నాగేశ్వరరావు ఎమ్మెల్యే ఇంటూరీ నాగేశ్వరరావు ని కలిసి ఆ సమస్యను పరిష్కారము చేసే విధంగా జిల్లా విద్యుత్ శాఖఅధికారి విద్యుత్ శాఖ మంత్రిగొట్టిపాటి రవికుమార్ తో మాట్లాడి సుమారు రూ60 లక్షల వ్యయంతో నూతనంగా 33 కె.వి లైన్ ను గుడ్లూరు నుంచి చిన్నలాటరపు సబ్ స్టేషన్ వరకు సుమారు 10. కె ఏం లైన్ల మంజూరుచేయించి యుద్ధ ప్రాతిపదికగా ప్రస్తుతం ఉన్న కన్స్ట్రక్షన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లెల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వేగవంతంగా పనులు జరుగుతున్నాయి. అక్టోబర్ నెలలోగా లైను పూర్తి చేసి చిన్న లాటరీపి సబ్ స్టేషన్కు కరెంటును కందుకూరు 132 కేవీ ట్రాన్స్కో నుంచి విద్యుత్ సరఫరాను పునరుద్ధించాలని గుత్తేదారులకు ఆదేశాలను జారీ చేశారు.ఈ కార్యక్రమం వర్షాలు సైతం లెక్కచేయకుండా పనులు వేగవంతంగా చేస్తున్నందుకు ఎమ్మెల్యే నాగేశ్వర రావు,విద్యుత్ శాఖ జిల్లా అధికారి కట్టా వెంకటేశ్వర్లు, కన్స్ట్రక్షన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం నాగేశ్వరరావు లకు ఈ గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ కృతజ్ఞతలను తెలియ జేశారు.ఈ లైన్ పనులు కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ తో పాటి విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గుడ్లురు తాటికొండ మధుబాబు దగ్గర ఉండి పనులను వేగవంతంగా జరిగే విధంగా చర్యలను చేపడుతున్నారు.



# ఏపీ ప్రజలకు అలర్ట్.. మరోసారి భారీ వర్షాలు..

**నమస్తే హైదరాబాద్** : బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావం వల్ల రాష్ట్రంలో మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ వాతావరణ శాఖ హెచ్చరించింది. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి మన్నార్ గల్ఫ్ వరకు.. తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు ప్రాంతాల మీదుగా సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడారు.ద్రోణి ప్రభావంతో ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో రెండు రోజులపాటు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. ప్రజలు చెట్ల క్రింద నిలబడరాదని, అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అలాగే ఇవాళ పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసినట్లు తెలిపారు. తిరుపతి జిల్లా దక్కిలిలో 77.2మిమీ, అల్లూరి జిల్లా అరకులో 61మిమీ, నెల్లూరు జిల్లా దగదర్తిలో 57.7మిమీ, బాపట్ల జిల్లా రామకూరులో 56.5మిమీ, అనకాపల్లి జిల్లా పాములవాకలో 48.5మిమీ, కడప జిల్లా పులివెందులలో 45.5మిమీ వర్షపాతం నమోదైందని ఆయన పేర్కొన్నారు.రేపు(గురువారం) కూడా పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దూర ప్రయాణాలు రద్దు చేసుకోవాలని పేర్కొన్నారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే అధికారులకు సమచారం ఇవ్వాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు.



# నా పాలనలో కల్తీ మద్యమే లేదు



**నమస్తే హైదరాబాద్** : 'నేను అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎక్కడా కల్తీ మద్యమే కనిపించలేదు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కల్తీ మద్యాన్ని కుటీర పరిశ్రమగా ప్రోత్సహిస్తోంది' అని వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం తాడేపల్లి ప్యాలెస్‌లో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, పార్లమెంటరీ సమన్వయకర్తలతో ఆయన సమావేశమయ్యారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమానికి పిలుపిచ్చారు. 'నేను అధికారంలో ఉండగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టేందుకు అడుగులు వేశా. కూటమి అధికారంలోకి వచ్చాక వాటిని ప్రైవేటీకరించేందుకు చర్యలు చేపట్టింది. ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పంచాయతీ నుంచి రాష్ట్ర స్థాయి దాకా నిరసన కార్యక్రమాలను చేపట్టాలి. నేను 9న నర్సీపట్నం వైద్య కళాశాలను సందర్శించి, ఆందోళన కార్యక్రమాన్ని ప్రారంభిస్తా. ప్రైవేటీకరణను నిరసిస్తూ కరపత్రాలను పంచుదాం. ఒక్కో పంచాయతీలో 500 మంది సంతకాలు చొప్పున కోటి సంతకాలు సేకరించాలి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ సమన్వయకర్త 2 గ్రామాలను తప్పనిసరిగా సందర్శించాలి. గ్రామ సభలు నిర్వహించాలి. 28న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహిద్దాం. నవంబరు 24న సేకరించిన సంతకాలను గవర్నర్‌కు అందిద్దాం' అని తెలిపారు.

# నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**నమస్తే హైదరాబాద్ :**,పట్టణ పోలీస్ స్టేషన్ ను డిఎస్పి బాలసుబ్రహమణ్యం బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లో మెయింటైన్ చేస్తున్న రికార్డ్స్ పరిశీలి%శీ%చారు. డ్రోన్ కెమెరా ఉపయోగించడం, రౌడీ షీటర్స్ పై నిఘా ఉంచడం,మహిళ, సీనియర్ సిటిజన్ల, సైబర్ నేరాలు, మిస్సింగ్ కేసులు, అనుమానాస్పదమృతి కేసులు, ప్రాపర్టీనేరాలు, పేకాట, ఆన్లైన్ యాప్స్ , బెట్టింగ్ యాప్స్ , క్రికెట్ బెట్టింగ్ తదితర నేరాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వాటిని పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందే విధంగా ముద్దాయిలను వెంటనే అరెస్ట్ చేయాలని ఆదేశించారు.తదనంతరం , పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనిఆదేశించారు.ఆయన వెంట సిఐ అన్వర్ భాషా,పట్టణ యస్ ఐ శివ నాగరాజు,తదితరులు ఉన్నారు.

# గ్రూప్ 1పై జోక్యం చేసుకోలేం

**అభ్యంతరాలుంటే హైకోర్టునే ఆశ్రయించండి**

**నియామకాలపై స్టే ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ**



**నమస్తే హైదరాబాద్ :** గ్రూప్-1 పరీక్షలపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ)తోపాటు రాష్ట్రప్రభుత్వానికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. గ్రూప్-1 నియామకాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ప్రధాన అప్పీళ్లపై హైకోర్టులో ఈ నెల 15వ తేదీనే విచారణ ఉన్నదని.. ఈ స్థితిలో జోక్యం చేసుకోలేమని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగానే నియామకాలు ఉండాలని స్పష్టం చేసింది. గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో టీజీపీఎస్సీ పారదర్శకంగా వ్యవహరించలేదని, సమగ్రతను పాటించలేదని, మూల్యాంకనంలో తప్పులు జరిగాయని పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించగా... హైకోర్టు సింగిల్ జడ్జి వారికి అనుకూలంగా తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. టీజీపీఎస్సీ ఆ తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ ఎదుట సవాల్ చేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై డివిజన్ బెంచ్ స్టే విధిస్తూ.. సెప్టెంబరు 24న మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చి, తదుపరి విచారణను అక్టోబర్ 15కు వాయిదా వేసింది. తుది తీర్పునకు లోబడే నియామకాలు ఉంటాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. దీంతో అదేరోజు రాత్రి టీజీపీఎస్సీ తుది ఫలితాలు విడుదల చేసింది. మరుసటి రోజే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 562 మంది గ్రూప్-1 అధికారులకు నియమాక పత్రాలు అందించారు. అయితే.. డివిజన్ బెంచ్ ఉత్తర్వులను చింతలపాటి ఉపేందర్ సహా మరికొందరు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆ పిటిషన్లపై మంగళవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు కె.పరమేశ్వర్, పీఎస్ పట్వాలియా, తెలంగాణ ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ ఏ.సుదర్శన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి, ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ దేవిన సెహగల్, న్యాయవాది శ్రీకాంత్ వర్మ హాజరయ్యారు. ఇరువర్గాల వాదనల విన్న ధర్మాసనం.. ఈ పరిస్థితుల్లో జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేస్తూ పిటిషన్లను కొట్టివేసింది. ఈ అప్పీళ్లకు ప్రాధాన్యమిచ్చి, వీలైనంత త్వరగా విచారణ పూర్తి చేసి తీర్పు వెలువరించాలని హైకోర్టుకు సూచించింది. హైకోర్టులో వీటిపై త్వరగా విచారణ పూర్తయ్యేందుకు ఇరుపక్షాలూ పూర్తి సహకారం అందించాలని ఆదేశించింది. కాగా.. సుప్రీం తీర్పుపై టీజీపీఎస్సీ హర్షం వ్యక్తం చేసింది. గ్రూప్-1తోపాటు అన్ని పరీక్షలూ అత్యంత పారదర్శకంగా నిర్వహించామని అధికారులు తెలిపారు. ఇప్పటికే ఉత్తర్వులు అందుకుని శిక్షణలో ఉన్న గ్రూప్-1 అధికారులు సైతం ఈ తీర్పు పట్ల హర్షం వెలిబుచ్చారు.

# పోలీస్ వ్యవస్థను ప్రజా అనుకూలంగా తీర్చిదిద్దాలి....వార్షిక తనిఖీ...

**డీఐజీ శ ఎల్.ఎస్.చౌహాన్, ఐపిఎస్,**





**నమస్తే హైదరాబాద్ :** జోన్%-ఎ××% జోగులాంబ డీఐజీ ఎల్. ఎస్. చౌహాన్, ఐపీఎస్ బుధవారం (08-10-2025) మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు.తనిఖీ సందర్భంగా డీఐజీ జిల్లా పోలీసు కార్యాలయం పరిధిలోని విభాగాలు ు డిపిఓ , స్పెషల్ బ్రాంచ్, డి సి ఆర్ బి ఏ ఆర్ హెడ్క్వార్టర్స్ తదితర విభాగాలను సందర్శించి, పనితీరు, రికార్డు నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణ, పారదర్శకత, మరియు కార్యనిర్వహణ విధానాలను సమీక్షించారు.డీఐజీ చౌహాన్ పోలీసు రికార్డులు, రిజిస్టర్లు, ఆఫీస్ ఫైల్స్, బలగాల హాజరు రికార్డులు, ఆయుధ నిల్వలు, వాహనాల సంరక్షణ విధానాన్ని పరిశీలించి సిబ్బంది నిబద్ధతపై సంతృప్తి వ్యక్తం చేశారు.తనిఖీ అనంతరం డీఐజీ చౌహాన్ మాట్లాడుతూ "జిల్లా పోలీసు వ్యవస్థను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజలతో అనుసంధానం మెరుగుపరచి, సకాలంలో స్పందించడం ద్వారా పోలీసు వ్యవస్థపై నమ్మకం పెరుగుతుంది. సిబ్బంది క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి. రికార్డులు సక్రమంగా, నవీకరించబడిన విధంగా ఉంచడం అత్యవసరం. అధికారి-సిబ్బంది మధ్య సమన్వయం ఉంటే సేవా నాణ్యత మరింత మెరుగుపడుతుంది," అని సూచించారు.

డీఐజీ చౌహాన్ ఐపిఎస్ జిల్లాలో నేరాల నివారణ, చట్టవ్యవస్థ కాపాడటంలో జిల్లా పోలీసు బలగాలు చూపుతున్న కృషిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత క్రమశిక్షణతో ప్రజాసేవలో అగ్రగాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్, అదనపు ఎస్పీ ఎన్. బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డి సి ఆర్ బి డి ఎస్ పి రమణా రెడ్డి, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, ఏఓ రుక్మిణి భాయి, ఆర్ ఐ లు, మరియు వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు

# మాటల మంటలు-మంత్రి పొన్నం వ్యాఖ్యలతో వివాదం

**తీవ్రంగా స్పందించిన మంత్రి అడ్లూరి**

**తీరు మార్చుకోవాలని పొన్నం ప్రభాకర్‌కు హెచ్చరిక**

**సోనియా, రాహుల్, ఖర్గేకు ఫిర్యాదు చేస్తానన్న అడ్లూరి లక్ష్మణ్**

**దళిత సంఘాల ఫైర్.. పొన్నం వ్యాఖ్యలను తప్పుబట్టిన శ్రీధర్‌బాబు**

**తాను అడ్లూరిని ఉద్దేశించి మాట్లాడలేదని మరోసారి పొన్నం వివరణ**



**నమస్తే హైదరాబాద్ :** ఇద్దరు మంత్రులకు పీసీసీ చీఫ్ ఫోన్.. నేడు వారితో సమావేశం! హైదరాబాద్/కరీంనగర్, అక్టోబరు 8జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యల వివాదం.. చినికి చినికి గాలివానగా మారుతోంది. పొన్నం వ్యాఖ్యల పట్ల మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తీవ్రంగా స్పందిస్తూ మంగళవారం వీడియో విడుదల చేశారు. ఇందులో పొన్నంతోపాటు మరో మంత్రి వివేక్ వెంకటస్వామి తీరునూ తప్పుబట్టారు. మరోవైపు పొన్నం ప్రభాకర్‌కు వ్యతిరేకంగా రాష్ట్రంలో పలుచోట్ల దళిత సంఘాల నేతలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దీంతో అప్రమత్తమైన టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్.. ఇటు పొన్నం ప్రభాకర్‌కు, అటు అడ్లూరి లక్ష్మణ్‌కు ఫోన్ చేసి వివాదాన్ని పరిష్కరించే ప్రయత్నం చేశారు. తిరిగి బుధవారం ఈ ఇద్దరు మంత్రులతో తన నివాసంలో సమావేశం కానున్నారు. ఆదివారం (ఈ నెల 5న) జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా నిర్వహించిన ప్రెస్‌మీట్ సందర్భంగా.. పొన్నం చేసిన వ్యాఖ్యలతో ఈ వివాదం మొదలైంది. ఆయనతోపాటు మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్న ఈ ప్రెస్‌మీట్ సందర్భంగా పొన్నం ప్రభాకర్ నోటి నుంచి వచ్చిన వ్యాఖ్యలు మంత్రి అడ్లూరిని.. బాడీ షేమింగ్ చేసేలా ఉన్నాయంటూ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అదే రోజు స్పందించారు. తాను చేసిన ఆ వ్యాఖ్యలు తన సిబ్బందిని ఉద్దేశించినవని, మంత్రినుద్దేశించి చేసినవి కాదని అన్నారు.

పొన్నం, వివేక్‌లపై ఆగ్రహం

పొన్నం వివరణతో సమసిపోయిందనుకున్న వివాదం అనూహ్యంగా మంగళవారం మళ్లీ రాజుకుంది. మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అడ్లూరి లక్ష్మణ్ వీడియో విడుదల చేశారు. పొన్నం ప్రభాకర్ తన తప్పు తెలుసుకుంటారని భావించానని, ఆయన మారకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. పొన్నం ప్రభాకర్ మాదిరిగా తనకు అహంకారంగా మాట్లాడటం రాదన్నారు. మాదిగ సామాజికవర్గంలో పుట్టడమే తన తప్పా? అని ప్రశ్నించారు. తాను కాంగ్రెస్ జెండాను నమ్ముకున్నవాడినని, మాదిగను కాబట్టే మంత్రి పదవి వచ్చిందని తెలిపారు. త్వరలోనే సోనియా, రాహుల్, మల్లికార్జున ఖర్గేను కలిసి తనకు జరిగిన అవమానాన్ని వివరిస్తానన్నారు. పొన్నం ప్రభాకర్ అలాంటి వ్యాఖ్యలు చేస్తుంటే.. అక్కడే ఉన్న వివేక్ సహచర మంత్రిగా కనీసం ఖండించలేదని తప్పుబట్టారు. తాను పక్కన ఉంటే వివేక్ ఓర్వడంలేదన్నారు. ప్రెస్‌మీట్‌లో తాను పక్కన కూర్చుంటే వివేక్ లేచి వెళ్లిపోవడం ఏంటని ప్రశ్నించారు. మరోవైపు మంత్రి శ్రీధర్‌బాబు సైతం పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలను తప్పుబట్టారు. ఇలాంటి వ్యాఖ్యలు పార్టీకి, ప్రభుత్వానికి మంచిది కాదన్నారు.

రంగంలోకి పీసీసీ చీఫ్..వివాదం తీవ్రరూపం దాలుస్తుండడంతో అప్రమత్తమైన టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్.. ఇద్దరు మంత్రులకు ఫోన్ చేసి పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఇద్దరూ సమన్వయంతో కలిసిమెలిసి పని చేసుకోవాలని సూచించారు. మరోవైపు ఇదే అంశంపై కాంగ్రెసకు చెందిన ఎస్సీ సామాజికవర్గ ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేలు, లక్ష్మీకాంత్, కాలె యాదయ్య మంగళవారం పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిశారు. అయితే ఈ అంశంపై తాను ఇప్పటికే పొన్నం, అడ్లూరితో చర్చించానని, సమస్య సద్దు మణిగిందని వారితో మహేశ్‌గౌడ్ చెప్పారు. ఇదిలా ఉండగా.. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తనపై చేసిన వ్యాఖ్యలపై స్పందించబోనని పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రెస్‌మీట్ సందర్భంగా ఏం జరిగిందన్నది పీసీసీ అధ్యక్షుడికి వివరించానని, పార్టీపరంగా ఆయన ఆదేశాలు శిరసావహిస్తానని తెలిపారు. తాను చేసిన వ్యాఖ్యలు అడ్లూరి లక్ష్మణ్‌ను ఉద్దేశించినవి కావని మరోమారు స్పష్టం చేశారు. తన వ్యాఖ్యలను బీఆర్ఎస్ సోషల్ మీడియా వక్రీకరించి ప్రచారం చేసిందని, ఆ ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని అన్నారు.

మాదిగ సామాజికవర్గం నిరసనలు..

మాదిగ సామాజికవర్గానికి చెందిన పలువురు అడ్లూరికి మద్దతుగా పలు చోట్ల మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి వైఖరిని నిరసించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో, చిగురుమామిడి మండల కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాగా, అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అహంపూరిత వ్యాఖ్యల వల్ల దళితులు, బలహీనవర్గాల మధ్య దూరం పెరుగుతుందని, పొన్నం ప్రభాకర్ ఈ విషయాన్ని అర్థం చేసుకొని తప్పును సరిదిద్దుకోవాలని సూచించారు. కాకా వెంకటస్వామి జయంతి వేడుకలకు అన్ని వర్గాల వారిని ఆహ్వానించిన మంత్రి వివేక్.. అడ్లూరి లక్ష్మణ్‌ను ఎందుకు ఆహ్వానించలేదని ప్రశ్నించారు. కాగా, మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలను మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆరెపల్లి రాజేందర్, గౌరవ అధ్యక్షుడు ప్రొఫెసర్ కాశీం తీవ్రంగా ఖండించారు. పొన్నం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ తెలిపారు.

# జూబ్లీహిల్స్ రేసులో నవీన్ యాదవ్!



**నమస్తే హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రేసులో నవీన్ యాదవ్ ముందంజలో ఉన్నారా? కాంగ్రెస్ టికెట్ ఆయనకే దక్కనుందా? అంటే పార్టీ వర్గాలు అవుననే అంటున్నాయి. ఈ ఉప ఎన్నికకు అభ్యర్థి ఎంపిక కోసం టీపీసీసీ ముగ్గురి పేర్లను అధిష్ఠానానికి పంపింది. మంగళవారం జూమ్ ద్వారా భేటీ అయిన సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్‌లు ఇన్‌చార్జి మంత్రులు సూచించిన పేర్లపై సమీక్షించారు. నవీన్ యాదవ్, సీఎన్ రెడ్డి, అంజన్‌కుమార్ యాదవ్ పేర్లను అధిష్ఠానానికి పంపారు. ఆయా అభ్యర్థుల సానుకూల, ప్రతికూల అంశాలను వివరించారు. మరోవైపు బొంతు రామ్మోహన్ మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తాను జూబ్లీహిల్స్ అభ్యర్థి రేసులో లేనని స్పష్టం చేశారు. తనకు టికెట్ కావాలని ఎవరినీ అడగలేదన్నారు. టికెట్ ఇచ్చినా, ఇవ్వకపోయినా అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని చెప్పారు. టీపీసీసీ ప్రతిపాదించిన మూడు పేర్లను అధిష్ఠానం పరిశీలించి, అభ్యర్థిని ఎంపిక చేయనుంది. సీఎం రేవంత్‌రెడ్డి అభీష్టం మేరకే అభ్యర్థిని నిర్ణయిస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. స్థానిక నేతనే అభ్యర్థిగా ఎంపిక చేయాలన్న ప్రతిపాదనకే సీఎం రేవంత్‌రెడ్డి మొగ్గు చూపుతున్నారు. స్థానిక కోటాలో నవీన్‌యాదవ్, సీఎన్ రెడ్డిలు పోటీ పడుతున్నారు. అయితే బీసీకే టికెట్ దక్కే అవకాశం ఉందంటూ పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ స్పష్టత ఇచ్చిననేపథ్యంలో నవీన్ యాదవ్ పేరు ఖాయమేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు టీపీసీసీ ప్రతిపాదించిన మూడు పేర్లు కాకుండా అనూహ్యంగా ఇతర సీనియర్ నేతల పేర్లు తెరపైకి వచ్చే అవకాశం కూడా ఉందన్న ప్రచారం జరుగుతోంది. బిహార్ ఎన్నికల్లో అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఏఐసీసీ కేంద్ర ఎన్నికల కమిటీ బుధవారం భేటీ కానుంది. ఆ భేటీలో జూబ్లీహిల్స్ అభ్యర్థి అంశం కూడా చర్చకు వస్తుందా? రాదా? అన్నదానిపై స్పష్టత లేదు. టీపీసీసీ ప్రతిపాదించిన పేర్లనే పరిగణనలోకి తీసుకుంటే బుధవారమే అభ్యర్థిని ప్రకటిస్తారని, సంప్రదింపులు జరపాలని భావిస్తే కొద్ది రోజులు పట్టే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# సీపీ సజ్జనార్ హెచ్చరిక.. సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు



**నమస్తే హైదరాబాద్ :** చేతిలో సెల్‌ఫోన్, చెవిలో ఇయర్‌ఫోన్ పెట్టుకొని పాటలు వింటూ డ్రైవింగ్ చేస్తే ఇకపై కఠిన చర్యలు తీసుకుంటామని సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌వాహనదారులను హెచ్చరించారు. కొంతమంది ఆటో, క్యాబ్, మినీ లారీల డ్రైవర్ల తీరు మరీ దారుణం. గూగుల్ మ్యాప్‌లు, వీడియోలు చూస్తూ రోడ్డుపై డ్రైవింగ్ చేస్తున్నారు. పక్కన వచ్చే వాహనదారులను పట్టించుకోకుండా ఒక చేతిలో సెల్‌ఫోన్, మరొక చేతిలో స్టీరింగ్ పట్టుకొని కార్లు, బైక్‌లు నడుపుతున్నారు. బైక్ రైడర్లు, స్విగ్గీ, జొమాటో, ఈ కామర్స్ డెలివరీ బాయ్స్ డ్రైవింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు. సెల్‌ఫోన్ మాట్లాడకుండా, గూగుల్ మ్యాప్‌ను చూడకుండా డ్రైవింగ్ చేసే పరిస్థితిలేదంటే అతిశయోక్తికాదు. సెల్‌ఫోనే లోకంగా వాహనాలు నడుపుతున్న కొందరు వాహనదారులు రోడ్డుపై ఉన్న గుంతలను ముందు వెళ్తున్న వాహనాలు పట్టించుకోవడంలేదు. దాంతో రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ క్రమంలో సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై సీపీ సజ్జనార్ సీరియస్ అయ్యారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. సో.. సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేసే వాహనదారులూ తస్మాత్ జాగ్రత్త.

# ఏపీ సర్కార్ మరో గుడ్‌న్యూస్.. మరింత విస్తరించనున్న "అమృత ఆరోగ్య పథకం"




**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అనాథలు, నిరాశ్రయులు, వృద్ధుల కోసం అమలు చేసే "అమృత ఆరోగ్య పథకం" విస్తరించాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 2,812 మందికి అమృత ఆరోగ్య పథకం వర్తింపజేస్తోంది. అదనంగా 1,113 మంది అనాథలు, నిరాశ్రయులు, వృద్ధులకు అమృత ఆరోగ్య పథకం వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య కార్యదర్శి సౌరభ్ గౌర్ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ సీఈవోకు సూచించారు.ప్రస్తుతం ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 2,812 మంది ఉన్నారు గుర్తించిన వారందరికీ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా ఉచితంగా వైద్యసేవలు అందనున్నాయి. అమృత ఆరోగ్య పథకం కింద 1,044 థెరపీలు , సర్జరీలు సహా ఏడాదికి రూ. 2.50 లక్షల వరకు ఉచిత వైద్య సాయం అందిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. తాజాగా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో అనాథలు, నిరాశ్రయులైన వారికి, వృద్ధులకు "అమృత ఆరోగ్య పథకం" ద్వారా మరిన్ని వైద్య సేవలు దక్కనున్నాయి.

# మహిళ ప్రాణం తీసిన గుంత



**నమస్తే హైదరాబాద్ :** రోడ్డుపై ఉన్న గుంత కారణంగా ఓ మహిళ మృతి చెందింది. మహారాష్ట్రలోని పాల్ ఘర్ జిల్లాకు చెందిన అనిత తన భర్తతో కలిసి బైక్ పై నవ్జే అనే గ్రామానికి వెళ్లింది. అక్కడ పని ముగించుకుని తిరిగి ఇద్దరు స్వగ్రామానికి బైకుపై బయలు దేరారు. ఈ క్రమంలో రోడ్డుపై ఉన్న గుంతను గమనించకపోవడంతో బైకు ఒక్కసారిగా అందులో పడింది. దీంతో వెనుక కూర్చొన్న అనిత ఎగిరి రోడ్డుపై పడింది. ఈ ప్రమాదంలో ఆమె తలకు బలమైన గాయలు కావడంతో సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ అనిత మృతి చెందింది. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఆ రోడ్డును నిర్మించిన కాంట్రాక్టర్‌పై మృతురాలి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూ. 12 కోట్లు ఖర్చు చేసి ఆ రోడ్డుకు మరమ్మతులు చేసినా.. గుంతలు ఏర్పడటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే మార్గంలో రోడ్డుపై ఉన్న గుంతల కారణంగా నాలుగు రోజుల క్రితం 55 ఏళ్ల వ్యక్తి కూడా మృతి చెందాడని స్థానికులు తెలిపారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రూ.50 వేల కంటే ఎక్కువ నగదుతో ప్రయాణాలొద్దు..



**నమస్తే హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ శాసనసభ ఉపఎన్నికకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రజలకు కీలక సూచన చేశారు. సరైన పత్రాలు లేకుండా రూ.50 వేల కంటే ఎక్కువ నగదుతో ప్రయాణాలు చేయవద్దని, పట్టుబడితే డబ్బును సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో హైదరాబాద్ జిల్లా పరిధిలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలు ఎక్కడికక్కడ తనిఖీలు చేస్తాయని ప్రకటించారు. జూబ్లీహిల్స్ శాసనసభ ఉపఎన్నికలకు సంబంధించి జిల్లా ఫిర్యాదుల కమిటీ, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ)లను కర్ణన్ ఏర్పాటు చేశారు. తనిఖీల్లో సీజ్ చేసిన నగదును సరైన పత్రాలు చూసి ఈ కమిటీనే విడుదల చేస్తుంది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయ భవనం మూడో అంతస్తులో ఈ కమిటీ కార్యాలయం ఉంది. ఇక, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ)కి జిల్లా ఎన్నికల అధికారిచైర్మన్‌గా వ్యవహరిస్తారు.

# నక్సల్స్ అడ్డాలో విదేశీయులు

## నంబి జలపాతాన్ని సందర్శించిన జర్మనీ పర్యాటకులు

## ఆపరేషన్ కగార్‌తో మారుతున్న బస్తర్ ముఖ చిత్రం

**నమస్తే హైదరాబాద్ :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నక్సల్స్ ప్రభావవిత ప్రాంతం బస్తర్ అడవుల పేరు వినగానే ఒకప్పుడు ప్రజలు భయపడేవారు. కానీ, 'ఆపరేషన్ కగార్'తో ఆ పరిస్థితి మారింది. కేంద్ర బలగాలు అడవుల్లో అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టడంతో బస్తర్ ముఖచిత్రం కొత్తదనం సంతరించుకుంది. ఎత్తైన గుట్టలు, లోయలు, కనువిందు చేసే జలపాతాలతో నిండిన బస్తర్ అంటేనే అందాలకు నిలయం. గతంలో రోడ్డు సౌకర్యం లేక జిల్లా కేంద్రాలకే పరిమితమైన పర్యాటకులు, ఇప్పుడు మారుమూల ప్రాంతాలకు కూడా తరలివస్తున్నారు. ఈ అభివృద్ధి నేపథ్యంలో, బీజాపూర్ జిల్లాలోని నంబి జలపాతాన్ని సందర్శించడానికి మంగళవారం ఇద్దరు జర్మనీ దేశస్థులు వచ్చారు. వారు నంబి గ్రామస్థులతో మాట్లాడారు. జలపాతం అందాలను తమ కెమెరాల్లో బంధించారు. స్థానికులతో వంట వండించుకుని భోజనం చేశారు. ఆ విదేశీ పర్యాటకులు ఇక్కడి మావోయిస్టులు, వారి జీవనశైలి, పోలీసుల మోహరింపు గురించి, అలాగే ఆదివాసీల జీవన స్థితి గతుల గురించి అడిగి తెలుసుకున్నారు.



# స్వగ్రామంలో సీఎం చంద్రబాబు

**నమస్తే హైదరాబాద్ :** సీఎం చంద్రబాబు మంగళవారం తన స్వగ్రామమైన తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లె వచ్చారు. తన సోదరుడు, మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడి సంవత్సరీకం పూజల్లో పాల్గొన్నారు. ఉదయం 11.30కు చంద్రగిరి మండలం ఎ.రంగంపేట హెలిపాడ్‌కు చేరుకున్న చంద్రబాబు.. అక్కడి నుంచి రోడ్డుమార్గాన నారావారిపల్లె వచ్చారు. ఇంట్లో పూజలు పూర్తయ్యాక సతీమణి భువనేశ్వరి, కుమారుడు లోకేశ్, సోదరుడి సతీమణి ఇందిర, వారి కుమారులు రోహిత్, గిరీశ్‌తో కలసి స్మృతివనంలోని రామ్మూర్తినాయుడు సమాధిని సందర్శించి, నివాళులు అర్పించారు. అనంతరం ఇంటికి చేరుకుని, అక్కడికి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడారు. మధ్యాహ్నం 2.15కు లోకేశ్‌తో కలసి హెలికాప్టర్‌లో ఉండవల్లికి



తిరుగు ప్రయాణమయ్యారు.మానసిక వికలాంగురాలి గోడు విని.. చలించిన సీఎం సోదరుడి సంవత్సరీకంలో పాల్గొనేందుకు స్వగ్రామానికి వచ్చిన సీఎం చంద్రబాబు.. కేవలం మూడు గంటలు మాత్రమే ఇక్కడ గడిపారు. పూజా కార్యక్రమాల్లో బిజీగా ఉన్నా.. మధ్యలో అరగంటకుపైగా ప్రజల కోసం కేటాయించారు. తనను కలిసేందుకు వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలను పలకరిస్తూనే జనం నుంచి వినతులు స్వీకరించారు. బాధిత జనం చెప్పింది ఓపికగా విని, తదుపరి చర్యల కోసం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తిరుగు ప్రయాణంలో వైకల్యంతో బాధపడుతున్న పదేళ్ల చిన్నారిని చూసి కాన్వాయ్ ఆపించి మరీ పలకరించారు. నాయుడుపేటకు చెందిన మానసిక వికలాంగురాలు ప్రత్యూష వివరాలు తెలుసుకున్నారు. తల్లిదండ్రులు లేని ఆ చిన్నారి పెద్దనాన్న సంరక్షణలో ఉందని, 90 శాతం వైకల్యంతో ఉన్నా.. పూర్తి పెన్షన్ అందడం లేదని తెలుసుకున్న సీఎం.. ప్రస్తుతం ఇస్తున్న రూ.6 వేలు కాకుండా రూ.15 వేలు పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేశ్వర్‌ను ఆదేశించారు.

# పత్తి రైతులకు గుడ్‌న్యూస్.. మీరు పండించిన ప్రతి కిలో కొంటాం.

**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలోని పత్తి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. వారు పండించే ప్రతి కిలో పత్తిని కేంద్రం కొనుగోలు చేస్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. న్యూఢిల్లీలోని ఉద్యోగ్ భవన్‌లో పత్తి సేకరణపై జరిగిన సమావేశంలో ఆయన కీలక విషయాలు వెల్లడించారు. రైతులకు సజావుగా, ఇబ్బందులు లేకుండా సేకరణ జరిగేలా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గత ఏడాది తెలంగాణ పత్తిలో దాదాపు 80శాతం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. ఈ క్రమంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్ర జౌళి మంత్రి గిరిరాజ్ సింగ్‌ను వ్యక్తిగతంగా అభ్యర్థించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు. సీసీఐ నుండి చెల్లింపులు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని, ఇది పారదర్శకతను పెంచుతుందని, అవినీతికి తావు లేకుండా చేస్తుందని నొక్కి చెప్పారు.అంతర్జాతీయ ధరలు తగ్గినా రైతులకు భరోసా

అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి ధరలు తగ్గినప్పటికీ.. భారత రైతులకు ఆర్థిక నష్టం రాకుండా రక్షించడానికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. రైతులు తమ ఉత్పత్తులను ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు విక్రయించవద్దని, కేంద్రం అండగా ఉంటుందని వారికి విజ్ఞప్తి చేశారు.

కొత్త యాప్‌తో రద్దీకి చెక్

ప్రతి సంవత్సరం కొనుగోలు సమయంలో ఎదురయ్యే ప్రధాన సమస్య.. పెద్ద సంఖ్యలో రైతులు ఒకేసారి మార్కెట్లకు పత్తి తీసుకురావడం వలన జిన్నింగ్ మిల్లుల వద్ద రద్దీ ఏర్పడడం. దీనిని పరిష్కరించడానికి, రైతులు తమ ఉత్పత్తులను తీసుకురావడానికి నిర్దిష్ట సమయ స్లాట్‌లను కేటాయించడానికి వీలుగా కొత్త మొబైల్ యాప్‌ను ప్రారంభించినట్లు కేంద్రమంత్రి ప్రకటించారు. ఇది ఆలస్యాన్ని నివారించడానికి, రద్దీని తగ్గించడానికి, మధ్యవర్తుల పాత్రను అరికట్టడానికి సహాయపడుతుందని వివరించారు.

తెలంగాణ ప్రభుత్వానికి కీలక సూచనలు

పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు దాని తేమ శాతాన్ని తగ్గించడంలో ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఈ అంశంపై రైతులకు అవగాహన కల్పించాలని కిషన్ రెడ్డి సూచించారు. పత్తిని ఎండబెట్టడానికి, తేమను తగ్గించడానికి అవసరమైన వ్యవసాయ సంబంధిత మౌలిక సదుపాయాలను నిర్మించడంలో రైతులకు



సహాయపడటానికి %వీ+చీ=జు+ూ% నిధులను ఉపయోగించుకోవాలని కోరారు. ఇది పత్తి నాణ్యతను మెరుగుపరచడానికి, తిరస్కరణను నివారించడానికి సహాయపడుతుంది. అధిక సాంద్రత కలిగిన పత్తి తోటల వల్ల రైతు ఆదాయం మూడు రెట్లు పెరుగుతుందని కేంద్రం సిఫార్సు చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఈ మెరుగైన విత్తన రకాలను ఇంకా ఎందుకు స్వీకరించలేదని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

అధికారులకు స్పష్టమైన ఆదేశాలు

మొత్తం 122 కొనుగోలు కేంద్రాలలో అధికారులు, రైతు కమిటీలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కిషన్ రెడ్డి ఆదేశించారు. పత్తిలో తేమ శాతాన్ని ఖచ్చితంగా కొలవడానికి ఆధునిక యంత్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు, సేకరణ యొక్క ప్రతి దశలోనూ పారదర్శకత, న్యాయం ఉండేలా చూస్తామని పునరుద్ఘాటించారు. రైతులు 12శాతం కంటే తక్కువ తేమ ఉన్న పత్తిని తీసుకురావాలని సూచిస్తూనే, కొంచెం ఎక్కువ తేమ ఉన్న ఉత్పత్తులను తిరస్కరించవద్దని, వారికి తగిన విధంగా మార్గనిర్దేశం చేయాలని అధికారులను ఆదేశించారు.

# మంత్రం వేస్తానంటూ.. యువతిని ముగ్గులోకి దించిన ఫేక్ బాబా



**నమస్తే హైదరాబాద్ :** ఓ యువతి ని ఫేక్ బాబా మోసగించాడు ఈ సంఘటన హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలోని నవాబ్ సాహెబ్ కుంటలో జరిగింది. ఈ కేసుకి సంబంధించిన వివరాలను పాతబస్తీ పోలీసులు వెల్లడించారు. హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలోని నవాబ్ సాహెబ్ కుంటలో నివసించే కుటుంబానికి చెందిన ఒక యువతి అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. ఇదే అదునుగా భావించిన నకిలీ బాబా వారి కుటుంబాన్ని మోసం చేశాడు. యువతికి మంత్రించి బాగుచేస్తానని చెబుతూ ఓ బాబా రోజూ ఇంటికి వచ్చేవాడు. మంత్రాలు వేస్తే ఆరోగ్యం మెరుగవుతుందనే నమ్మకంతో తల్లిదండ్రులు ఆ యువతిని ఆయన వద్దకు తరచూగా పంపించారు. ఒక దశలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న యువతిని దర్గాలో మంత్రిస్తే పూర్తిగా కోలుకుంటుందని నమ్మించి ఆమెను తీసుకెళ్లి తనతో వివాహం చేసుకున్నాడు. కొన్ని రోజుల పాటు కూతురు ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు పాతబస్తీ పోలీసులను ఆశ్రయించారు. యువతి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఇంతలో యువతి తల్లిదండ్రులకు ఫోన్ చేసి మాట్లాడింది. తాను మేజర్‌ని అని, ప్రేమించి స్వచ్ఛందంగా బాబాని వివాహం చేసుకున్నానని చెప్పింది. అంతేకాదు సమయం, సందర్భం చూసుకుని నిర్ణయం తీసుకున్నానని, అంతా తన ఇష్టపూర్వకంగానే జరిగిందంటూ క్లారిటీ ఇచ్చింది. యువతి స్వచ్ఛందంగా వెళ్లిందని తెలిసిన వెంటనే మిస్సింగ్ కేసును పాతబస్తీ పోలీసులు క్లోజ్ చేశారు. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే బాబాకి ఇది వరకే పెళ్లయి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారని చెబుతున్నారు పోలీసులు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తీవ్ర విచారంలో మునిగిపోయారు. తమ కూతురు తిరిగి తమ దగ్గరికి రావాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. మాయ మాటలు చెప్పి మంత్రాల పేరిట యువతిని ప్రభావితం చేసిన బాబాని కఠినంగా శిక్షించాలని యువతి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# అధిక వడ్డీ ఎర.. కోట్లలో అప్పులు!

**ఏజెంట్ల వ్యవస్థ.. కమిషన్లు.. నజరానాలు**

**2 కోట్లు సేకరిస్తే కారు.. కోటి తెస్తే బైక్**

**కొన్నాళ్ల పాటు ఠంచనుగా 10% వడ్డీ**

**వెయ్యి కోట్లు సేకరించినట్లు అంచనా!**

**నల్లగొండ జిల్లాకు చెందిన బాలాజీ దందా.. ఉన్నట్టుండి మాయం**

**బాధితుల ఆగ్రహం.. బాలాజీ ఇంటిపై దాడి**

**నమస్తే హైదరాబాద్ :** రెండు కోట్ల రూపాయలు 'పెట్టుబడి' తెస్తే ఏజెంట్లకు స్విఫ్ట్ కారు బహుమానం. రూ.కోటి తెస్తే లక్షల విలువైన బైక్ నజరానా. ఏజెంట్లకు 6 శాతం కమీషన్.. డబ్బు ఇచ్చిన వారికి 10 శాతం వడ్డీ! ఇలా ఓ ఘరానా మోసగాడు అధిక వడ్డీలు, ఏజెంట్లకు కమిషన్ల ఆశ చూపి కోట్లాది రూపాయలు అప్పులు తీసుకుని పరారయ్యాడు. దాంతో మధ్యవర్తిగా ఉండి కోటి రూపాయలు అప్పులు ఇప్పించిన వ్యక్తి ఆందోళనతో ఆత్మహత్యాయత్నం చేశాడు. మంగళవారం నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం వద్దిపట్ల పంచాయతీ పరిధిలోని పలుగుతండాలో ఈ ఘటన చోటుచేసుకుంది. పలుగుతండాకు చెందిన రమావత్ సరియా నాయక్ మధ్యవర్తిగా ఉండి తన బంధువు రమావత్ బాలాజీ నాయక్‌కు రూ.కోటి వరకు అప్పులు ఇప్పించాడు. దీనికి బాలాజీ నాయక్ నెల నెలా 10 శాతం వడ్డీ, సరియా నాయక్‌కు 6 శాతం కమీషన్ ఇస్తున్నాడు. అయితే మూడు నెలలుగా వడ్డీ ఇవ్వకపోగా, 15 రోజులుగా బాలాజీ ఫోన్‌లో కూడా దొరకడం లేదు. దీంతో ఒత్తిడికి లోనైన సరియా నాయక్ ఆదివారం రాత్రి మిర్యాలగూడలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. అతన్ని హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించగా.. వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో సరియా నాయక్ బంధువులు, బాధితులు300మంది బాలాజీ నాయక్ ఇంటిపై దాడి చేశారు. ఫర్నిచర్ ధ్వంసం చేసి బయటకు తెచ్చి నిప్పుపెట్టారు. ఈ ఘటనలపై తమకు ఎవరూ ఫిర్యాదు చేయలేదని పెద్దఅడిశర్లపల్లి పోలీసులు చెబుతున్నారు. వాస్తవానికి బాలాజీనాయక్ అధిక వడ్డీల ఎర వేసి సుమారు వెయ్యి కోట్ల వరకు సేకరించినట్లు



నాలుగు నెలల క్రితమే వెలుగులోకి వచ్చింది. దేవరకొండ ఏరియా పబ్లిక్ ఫ్రాడ్ అవేర్‌నెస్ గ్రూప్ అనే స్వచ్ఛంద సంస్థ సభ్యులు నల్లగొండ జిల్లా కలెక్టర్‌కు జూన్‌లో ఫిర్యాదు చేశారు. రూ.1,000 కోట్ల వరకు అక్రమంగా సమీకరించాడని పేర్కొన్నారు. కానీ, విచారణ ముందుకు సాగలేదు. ఈ లోపు కొందరు పంచాయితీ నిర్వహించి మూడు నెలల్లో ఎవరి డబ్బులు వారికివ్వాలని సూచించారని, దీంతో బాధితులెవరూ అధికారికంగా ఫిర్యాదులు చేయలేదని తెలుస్తోంది

ఏజెంట్ల వ్యవస్థ...

పెద్దసంఖ్యలో ఏజెంట్లను నియమించుకున్న బాలాజీ నాయక్ పీఏ పల్లితో పాటు, చందంపేట, కొండమల్లేపల్లి, మిర్యాలగూడ, దేవరకొండ, తిరుమలగిరి (సాగర్) ప్రాంతాల్లో గిరిజనులు, ఉద్యోగులు, అధికారుల నుంచి అప్పులు తీసుకున్నాడు. వారికి నెలకు 10 శాతం వడ్డీ, ఏజెంట్లకు 6 శాతం కమీషన్ ఠంచనుగా ఇచ్చేవాడని, అలా నమ్మకం కలిగించి రూ.1,000కోట్లు సేకరించాడని చెబుతున్నారు. ఏజెంట్లకు నజరానాలు భారీగా ఇచ్చేవాడని, రూ.2 కోట్ల వరకు పెట్టుబడి తెస్తే స్విఫ్ట్ కారు, రూ.కోటి తెస్తే లక్ష విలువైన బైక్ ఇచ్చేవాడని చెబుతున్నారు. స్వగ్రామంలో రూ.3 కోట్లతో ఇల్లు కట్టుకున్న బాలాజీ నాయక్.. ఇటీవల తన పుట్టిన రోజు పార్టీకి రూ.50 లక్షలు ఖర్చు చేశాడని తెలుస్తోంది.

# సినిమా



## ఉడుపిలో రిషబ్ నివాసం..

## రేట్ ఎంతో తెలిస్తే దిమ్మ తిరిగిపోతుంది..!

రిషబ్ శెట్టి పేరు నేషనల్ లెవల్లో తెలియని వాళ్లు లేరంటే నమ్మాల్సిందే. 16 కోట్లు ఖర్చుపెట్టి ఆయన తీసిన కాంతార దాదాపు 450 కోట్లు కలెక్ట్ చేసి డివైన్ బ్లాక్ బస్టర్ అయింది. ఆ సినిమా ఇచ్చిన కాన్ఫిడెన్స్ తో సెకండ్ పార్టును తెరకెక్కిస్తే%ౌ% ఇప్పటికే 427.5కోట్లకు పైగా కలెక్ట్ చేసింది. ఇంకా హౌస్‌ఫుల్ థియేటర్లతో సక్సెస్‌ఫుల్‌గా దూసుకుపోతోంది. కాంతార దూకుడు చూసిన వారు అసలు రిషబ్‌శెట్టి ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారని తెలుసుకోవడానికి మరింత ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన ఇంటికి సంబంధించిన పలు విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఉడుపిలో రూ.12 కోట్లు విలువ చేసే మేన్షన్ ఉంది రిషబ్ శెట్టికి. ట్రెడిషనల్ కర్ణాటక ఆర్కిటెక్చర్‌కి, మోడ్రన్ టెక్నాలజీని జత చేసి తన అభిరుచి మేర గృహాన్ని నిర్మించుకున్నారు రిషబ్. కర్ణాటక ఉడుపిలోని కుందాపురలోనే ఆయన నివాసం ఉంది. కాంతార చాప్టర్ 1లో దాదాపు 90 శాతం పోస్ట్ ప్రొడక్షన్ అంతా ఆ ఊళ్లోనే జరిగింది. బర్మా టేక్ వుడ్‌నీ ఇత్తడిని కలగలిపి వుడ్ వర్క్ చేశారు రిషబ్ నివాసానికి. ఇంటి ముందు దాదాపు 300 కిలోల గ్రానైట్ రాయితో తులసి కోట ఉంటుంది. యక్షగానాన్ని తలపించే విషయాలు, యువరాజ్ సింగ్ ఆటోగ్రాఫ్ ఉన్న బ్యాట్, కాంతారలో ఉపయోగించిన రైఫిల్.. ఇలా.. ఇంట్లో ఉన్నప్రతిదీ రిషబ్ అభిరుచిని ప్రతిబింబిస్తూ ఉంటుంది. రిషబ్ ఇంట్లో ఉన్న చాంటింగ్ కార్నర్ గురించి సందర్శకులు గొప్పగా చెబుతుంటారు. అక్కడున్న బ్లాక్ స్టోన్ మీద ఏడు సెకన్ల పాటు ఎవరైనా నిలుచుంటే కాంతారలోని భూతకోల ధ్వనించేలా ప్రత్యేకించిన అమర్చిన మ్యూజిక్ సిస్టమ్ ఎలాంటివారినైనా ఇట్టే ఆకట్టుకుంటుందట.రిషబ్ నివాసంలో ఉన్న ప్రైవేట్ స్క్రీనింగ్ రూమ్‌కి కూడా ఫ్యాన్స్ ఉన్నారు. ఇటాలియన్ లెదర్ రిక్లయినర్స్ స్పెషల్ అట్రాక్షన్ అట. డాల్బీ అట్మాస్ సౌండ్‌తో అద్భుతమైన ఎక్స్ పీరియన్స్ ఇస్తుందట స్క్రీనింగ్ రూమ్. కిచెన్‌లో వాడిన నల్లరాతిని కొబ్బరినూనెతో పాలిష్ చేయించారట. రిషబ్ ఇంట్లో ఉన్న లైబ్రరీలో దాదాపు 1200 పుస్తకాలున్నాయట. అందులో జానపదాల నుంచి స్టీఫెన్ కింగ్ నావెల్స్ వరకూ ఉంటాయట. రిషబ్ ఇంటి కాపరి పేరు యక్ష. రిటైర్డ్ కోస్టల్ పోలీస్ డాగ్ అది. ఇంటి చుట్టూ ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలుంటాయి. విజిటర్స్ ఎవరైనా ఇంటి ముందున్న బ్రాస్ లాకర్స్ లో ఫోన్స్ డిపాజిట్ చేయాల్సిందే. ప్రతి నెలా వైఫై పాస్ వర్డ్ మారుతుంటుంది. కాంతార లోని ఫేమస్ డైలాగులే పాస్‌వర్డ్స్. రిషబ్‌కి తన నివాసంలో అత్యంత ఇష్టమైన ప్రదేశం రెయిన్ రూమ్ వర్షం పడేటప్పుడు దాన్ని ఆస్వాదిస్తూ రాసుకోవడం, సినిమాను ఎడిట్ చేసుకోవడం వల్ల క్రియేటివ్ టచ్ ఉంటుందని ఫీలవుతారు రిషబ్.





## దువ్విన ప్రతిసారి జుట్టు రాలుతుందా.. ఈ సింపుల్ చిట్కాలతో ఈజీగా చెక్ పెట్టండి

మీ తలపై కంటే మీ దువ్వెనపై ఎక్కువ వెంట్రుకలు కనిపిస్తే , మీకు జుట్టు రాలడం సమస్య ఉందని అర్థం. జుట్టు రాలడంతో ఇబ్బంది పడుతున్న వారిలో మీరు ఒకరైతే, ఈ వార్త మీ కోసమే. ఈ రోజుల్లో జుట్టు రాలడం చాలా సాధారణమైంది. దీని కారణంగా పురుషులలో బట్టతల రేటు పెరుగుతోంది. దీనిని నివారించడానికి అనేక మందులు, చికిత్సలు ఉన్నాయి. కానీ వీటి వల్ల కొన్ని సార్లు సౌడ్ ఎఫెక్ట్స్ కూడా కలగవచ్చు. కాబట్టి ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా మన ఇంట్లో దొరికే కొన్ని వస్తువలతో ఈ సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం. 1.ఎర్రపప్పుతో జుట్టు రాలే సమస్య చెక్..

మీ వంటగదిలో ఉండే ఎర్రపప్పుతో ఈ జుట్టురాలే సమస్యకు ఈజీ చెక్ పెట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఎర్ర పప్పులో మీ జుట్టు ఆరోగ్యానికి అవసరమైన ఇనుము, ప్రోటీన్, ఇతర ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. ఈ పప్పు మీ జుట్టు మూలాలను బలోపేతం చేయడవే కాకుండా.. మీ జుట్టు మెరుపును పునరుద్ధరించడానికి సహాయపడుతుంది. ఎర్ర పప్పులో జుట్టు పెరుగుదలకు అవసరమైన ఐరన్, ఫోలిక్ యాసిడ్, ప్రోటీన్, విటమిన్ సి వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ జుట్టును కాపాడేందుకు సహాయ పడుతాయి.

ఇందులో ఉండే ఇనుము జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో సహాయపడే నెత్తికి రక్త ప్రసరణను మెరుగుపరచడానికి చాలా అవసరం. అలాగే ఈ పప్పులో ఫోలిక్ ఆమ్లం ఎర్ర రక్త కణాల ఏర్పాటుకు సహాయపడుతుంది, ఇది మీ జుట్టు కుదుళ్లకు తగినంత ఆక్సిజన్‌ను అందిస్తుంది. ఇక వీటిలో ఉండే ప్రోటీన్ జుట్టును బలోపేతం చేయడానికి, జుట్టు తెగిపోకుండా నిరోధించడానికి సహాయపడుతుంది.

2. మెంతులు, కరివేపాకు

మన వంటిట్లో లభించే మెంతులు, కరివేపాకులతో కూడా జుట్టు రాలే సమస్యకు చెక్ పెట్టవచ్చు. ఇందు కోసం మీరు ఈ రెండింటి మిశ్రమాన్ని పేస్ట్‌లా చేసి జుట్టుకు అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. ఈ మిశ్రమాన్ని ఎలా తయారు చేయాలంటే.. మొదటగా 3 టీస్పూన్ల మెంతులు, ఒక గుప్పెడు కరివేపాకు తీసుకోండి. తర్వాత 2 కప్పుల నీరు సగం కప్పు అయ్యే వరకు తక్కువ వేడి మీద మరిగించండి. తర్వాత ఈ మిశ్రమాన్ని మిక్సర్‌లో వేసి పేస్ట్ లా చేయండి. షాంపూ వాడటానికి గంట ముందు ఈ పేస్ట్‌ను మీ తలకు, జుట్టుకు అప్లై చేయండి. తర్వాత మీరు దానిని సాధారణ నీటితో కడుక్కోవచ్చు. ఇది దీర్ఘకాలంలో మంచి ఫలితాలను ఇస్తుంది.



## లేట్ ప్రెగ్నెన్సీతో ఇన్ని సైడ్ ఎఫెక్ట్సా?.. గైనకాలజిస్టులు చెప్తోన్న షాకింగ్ ఫాక్ట్స్!

35 ఏళ్లు దాటిన తర్వాత గర్భం దాల్చడం వలన తల్లికి, బిడ్డకు కొన్ని ప్రమాదాలు ఉంటాయి. సరైన ఆరోగ్య సంరక్షణతో మంచి ఫలితాలు పొందవచ్చు. ఆలస్య వయసులో గర్భం దాల్చడంపై నిపుణులు కీలక విషయాలు చెప్పారు. 35 ఏళ్లు దాటిన తర్వాత గర్భధారణను 'అడ్వాన్స్‌డ్ మాతృ వయసు' అంటారు. ఇటీవలి సంవత్సరాలలో చాలా మంది మహిళలు కెరీర్, ఆర్థిక భద్రత లాంటి విషయాలకు ప్రాధాన్యత ఇస్తూ ఆలస్యంగా తల్లి కావాలని నిర్ణయం తీసుకుంటున్నారు.

తల్లి, బిడ్డకు ఉండే ప్రమాదాలు:

35 ఏళ్లు దాటిన తర్వాత గర్భం దాల్చడం వలన గర్భధారణ మధుమేహం , రక్తపోటు (%ఎఎజూవతీవఅంఅశీఅ%), ప్రీఎక్లాంప్సియా లాంటి సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువ. ప్రసవ సమయంలో సమస్యలు తలెత్తి సిజేరియన్ డెలివరీ అవసరం అయ్యే అవకాశం కొద్దిగా పెరుగుతుంది.

బిడ్డకు కూడా కొన్ని ప్రమాదాలు ఉంటాయి. పెద్ద వయస్సు గల తల్లులకు పుట్టే బిడ్డలలో డౌన్ సిండ్రోమ్ లాంటి క్రోమోజోమ్ అసాధారణతలు వచ్చే అవకాశం పెరుగుతుంది. నెలలు నిండకముందే పుట్టడం (%ూతీవఎ్ఞబతీవ దీఱతీష్ట్ర%), తక్కువ బరువుతో పుట్టడం లాంటి ప్రమాదాలు కూడా అధికం. అయితే, ప్రస్తుత స్క్రీనింగ్ పరీక్షల పురోగతి వలన ఈ ప్రమాదాలను ముందే గుర్తించవచ్చు.

మెరుగైన ఫలితాల కోసం పాటించాల్సిన చిట్కాలు:

గర్భధారణకు ముందు ప్రణాళిక: గర్భం ధరించడానికి ప్రయత్నించే ముందు డాక్టర్‌ను సంప్రదించండి. మొత్తం ఆరోగ్యాన్ని అంచనా వేసి, ఇప్పటికే ఉన్న సమస్యలు ఏవైనా ఉంటే వాటిని పరిష్కరించాలి.


క్రమం తప్పకుండ చెకప్స్: గర్భధారణ సమయంలో తరచుగా వైద్య పర్యవేక్షణ సమస్యలను త్వరగా నిర్వహించటానికి సహాయ పడుతుంది.

ఆరోగ్యకరమైన జీవనశైలి: సమతుల్య ఆహారం, మితమైన వ్యాయామం, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించటం, మద్యం, ధూమపానం మానేయటం తల్లి, పిండం ఆరోగ్యానికి గణనీయంగా సహాయ పడతాయి.

మానసిక ఆరోగ్యం: ఒత్తిడి నిర్వహణ, కుటుంబ మద్దతు ప్రసవ ప్రయాణంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి.అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ : అనేక మంది సెలబ్రిటీలు 40 దాటిన తర్వాత తల్లి కావడానికి ఐవీఎఫ్ లాంటి విధానాలు ఎంచుకుంటున్నారు.

## శ్రీరాముడిని గుర్తు చేసిన దక్షిణాఫ్రికా క్రికెటర్..

భారత్‌లో జరుగుతున్న మహిళల ప్రపంచ కప్ 2025 క్రికెట్ పోటీలలో ఒక అద్భుతమైన సంఘటన జరిగింది. దక్షిణాఫ్రికాకు చెందిన స్టార్ ప్లేయర్ టాజ్మిన్ బ్రిట్స్ తన సెంచరీని చాలా ప్రత్యేకంగా సెలబ్రేట్ చేసుకుని ప్రేక్షకుల మనసు గెలుచుకుంది. ప్రస్తుతం దేశంలో దసరా పండుగ ముగిసి, దీపావళి రాబోతున్న నేపథ్యంలో బ్రిట్స్ తన సెంచరీని శ్రీరాముడి విల్లు-బాణం ఫోజు పెట్టి సెలబ్రేట్ చేసుకోవడం హైలైట్‌గా నిలిచింది. ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది.టాజ్మిన్ బ్రిట్స్ సెంచరీ పూర్తయిన వెంటనే, మోకాలిపై కూర్చుని తన చేతులతో విల్లు-బాణం సంధించినట్లుగా ఫోజు ఇచ్చింది. ఈ స్పెషల్ సెలబ్రేషన్ చూసిన భారతీయ ప్రేక్షకులు ముగ్ధులయ్యారు. దేశంలో దసరా పండుగ వాతావరణం ఉన్న సమయంలో బ్రిట్స్ చేసిన ఈ సెలబ్రేషన్ శ్రీరాముడి అద్భుతమైన లీలలను గుర్తు చేసిందని అంటున్నారు. మైదానంలో బ్రిట్స్ యాక్షన్ చేసిన వీడియోను అభిమానులు తెగ షేర్ చేస్తున్నారు.టాజ్మిన్ బ్రిట్స్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉంది. దక్షిణాఫ్రికాకు చెందిన ఈ పవర్‌ఫుల్ బ్యాటర్ గత ఐదు వన్డే మ్యాచ్‌లలో ఏకంగా నాలుగు సెంచరీలు నమోదు చేసింది. ఈ ఏడాది 2025లో ఆమె బ్యాట్ నుంచి ఇప్పటివరకు ఐదు సెంచరీలు వచ్చాయి. ఈ ప్రదర్శనతో బ్రిట్స్ మహిళల క్రికెట్‌లో ఒక సంవత్సరంలో అత్యధిక సెంచరీలు చేసిన క్రీడాకారిణిగా రికార్డు సృష్టించింది. ఇంతకు ముందు ఈ రికార్డు భారత స్టార్ ప్లేయర్ స్మృతి మంధాన (2024లో నాలుగు సెంచరీలు) పేరు మీద ఉండేది. స్మృతి మంధాన ఈ ఏడాది 2025లో కూడా నాలుగు సెంచరీలు చేసి బ్రిట్స్‌కు గట్టి పోటీ ఇస్తోంది.




## ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారతీయుల సత్తా.. సిరాజ్, జడేజా భారీ జంప్.

వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఇన్నింగ్స్,140 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన తర్వాత భారత ఆటగాళ్లు ఐసీసీ ర్యాంకింగ్స్‌లో తమ స్థానాలను మెరుగుపరుచుకున్నారు. ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ర్యాంకింగ్స్‌లో పెద్ద ఎత్తున దూసుకెళ్లారు. మరోవైపు, న్యూజిలాండ్‌కు చెందిన యువ బ్యాట్స్‌మెన్ టిమ్ రాబిన్సన్ ఆస్ట్రేలియాపై అద్భుత ప్రదర్శన చేసి ఏకంగా 58 మంది ఆటగాళ్లను దాటేశాడు.మహ్మద్ సిరాజ్ వెస్టిండీస్‌తో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో మొత్తం 7 వికెట్లు పడగొట్టి, తన బౌలింగ్ ర్యాంకింగ్‌లో పెద్ద జంప్ కొట్టాడు. అతను ముగ్గురు బౌలర్లను వెనక్కి నెట్టి ఏకంగా 12వ స్థానానికి చేరుకున్నాడు. సిరాజ్ తన కెరీర్‌లోనే అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించాడు. ఇక వరల్డ్ నంబర్ 1 టెస్ట్ ఆల్‌రౌండర్ అయిన రవీంద్ర జడేజా కూడా బ్యాటింగ్‌లో తన ర్యాంక్‌ను మెరుగుపరుచుకున్నాడు. జడేజా టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో 25వ స్థానానికి చేరుకున్నాడు. దీంతో అతను కేఎల్ రాహుల్ (ప్రస్తుతం 35వ స్థానం) బెన్ స్టోక్స్ వంటి స్టార్ ఆటగాళ్లను దాటేశాడు.

న్యూజిలాండ్‌కు చెందిన యువ టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ టిమ్ రాబిన్సన్ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అద్భుతం చేశాడు. అతను ఆస్ట్రేలియాపై జరిగిన టీ20 సిరీస్‌లో 119 సగటుతో 119 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 156 కంటే ఎక్కువగా ఉంది. ఈ మెరుపు ప్రదర్శనకు రివార్డుగా, రాబిన్సన్ ఏకంగా 58 మంది బ్యాట్స్‌మెన్‌లను వెనక్కి నెట్టి 22వ స్థానానికి చేరుకున్నాడు.టాప్‌లో కొనసాగుతున్న ఆటగాళ్లు

ఐసీసీ ర్యాంకింగ్స్‌లో ఇతర ఫార్మాట్‌లలో టాప్‌లో ఉన్న ఆటగాళ్ల వివరాలు ఇలా ఉన్నాయి

టెస్ట్ బ్యాట్స్‌మెన్: ఇంగ్లాండ్‌కు చెందిన జో రూట్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

టెస్ట్ బౌలర్: టీమ్ ఇండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా నంబర్ 1 స్థానంలో ఉన్నాడు.


టెస్ట్ ఆల్‌రౌండర్: భారత ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా అగ్రస్థానాన్ని పదిలం చేసుకున్నాడు.

వన్డే బ్యాట్స్‌మెన్: భారత యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ టాప్ ర్యాంక్‌లో నిలిచాడు.

టీ20 బ్యాట్స్‌మెన్: టీ20 ర్యాంకింగ్స్‌లో అభిషేక్ శర్మ అగ్రస్థానంలో ఉన్నాడు.

టీ20 బౌలర్: వరుణ్ చక్రవర్తి నంబర్ 1 స్థానంలో ఉన్నాడు.

టీ20 ఆల్‌రౌండర్: పాకిస్తాన్‌కు చెందిన శాం అయ్యుబ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..